సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం, 03 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 124
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## సోనియా, రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

### నేషనల్ హెరాల్డ్ కేసులో జారీ

న్యూఢిల్లీ,మే2(సాక్ష్యం):
నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు నోటీసులు పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు

మిగతా 2 లో..



## హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు

### 8న ప్రారంభించనున్న సీఎం రేవంత్

హైదరాబాద్,మే2(సాక్ష్యం):
హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో

మిగతా 2 లో..



## అమరావతి అంటే ఒక నగరం కాదు..

# ఒక శక్తి

### చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

- స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం
- 60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు
- ఇవన్నీ ఏపీ ప్రగతికి.. వికసిత్ భారత్‌కు పునాదులు
- అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఏపీలో ఐటికి పెద్దపీట
- అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ
- అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం

అమరావతి,మే2(సాక్ష్యం):
మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో

మిగతా 2 లో..




ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోడీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు.

## దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

### నేటినుంచి 21వరకు దరఖాస్తులు

హైదరాబాద్,మే2(సాక్ష్యం):
తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులకు దోస్త్ నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణ రెడ్డి , కళాశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన సంయుక్తంగా డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ దోస్త్ 2025-26 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీంతో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు మార్గం

మిగతా 3 లో..



## ఎసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి

# హరిరామ్

### అవకతవకలపై కూపీ లాగనున్న ఎసిబి

హైదరాబాద్,మే2(సాక్ష్యం):
కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవకతవకల కేసులో చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఈఎన్‌సి భూక్య హరిరామ్‌ను ఏసీబీ అధికారులు ఐదు రోజులకస్టడీకి తీసుకున్నారు. ఈ నెల 6వ తేదీ వరకు హరి రామ్‌ను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో హరి రామ్ కీలకంగా వ్యవహరించారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ చీఫ్ ఈఎన్‌సీ హరి రామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిసిన అనంతరం ఆయనను పోలీసులు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో ఆయనను

మిగతా 3 లో..



## కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

- డీప్ వాటర్ సీపోర్టును ప్రారంభించిన ప్రధాని
- మోడీకి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేత శశిథరూర్
- థరూర్‌ను చూసి కొందరికి నిద్ర పట్టదన్న మోడీ

తిరువనంతపురం,మే2(సాక్ష్యం):
కాంగ్రెస్ నేత శశిథరూర్ కేరళలో ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిపై మోడీ సెటైర్లు వేసారు. ఇది చూసి కొందరికి నిద్రపట్టదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం కేరళలో పర్యటించారు. తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్

మిగతా 2 లో..

## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో అప్రమత్తం

- యుద్ధం వస్తుందన్న భయంలో పాలకులు
- 2నెలలకు సరుకులు సిద్ధం చేసుకోవాలని ఆదేశం

న్యూఢిల్లీ,మే2(సాక్ష్యం):
పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణ నెలకొన్న వేళ యుద్ధం తప్పదన్న ఆందోళన ఇరు దేశాల్లోనూ ఉంది. పాక్ ఇప్పటికే యుద్ధ సన్నద్ధతకు దిగింది. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు సూచనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఆహారం నిల్వ చేసుకోవాలంటూ స్థానికులను పీఓకే యంత్రాంగం అప్రమత్తం చేసింది. రెండు నెలలకు సరిపడా ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉన్న 13 నియోజకవర్గాల ప్రజలకు

మిగతా 3 లో..



## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

### బీసీ బిల్లును ఆమోదించినందుకు కృతజ్ఞతలు

హైదరాబాద్,మే2(సాక్ష్యం):
కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు

మిగతా 3 లో..

## కాంగ్రెస్ రంగు తేలిపోయింది

- ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం
- బీజేపీతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు
- హరీష్ సమక్షంలో బీజేపీ కార్యకర్తల చేరిక



సంగారెడ్డి,మే2(సాక్ష్యం):
పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఇకపోతే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాన అభివృద్ధిని ఆ పార్టీ పూర్తిగా విస్మరించిందన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి

మిగతా 2 లో..

## నత్తనడకన ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు

- భూసేకరణలో ఆలస్యంతో పనుల్లో జాప్యం
- అధికారులను మందలించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,మే2(సాక్ష్యం):
ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రాధాన్యతతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూమి సేకరణలో ఆలస్యం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. లక్షలాది ప్రయాణికుల రాకపోకలకు ఉపయోగపడే ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న పైవంతెన కోసం భూమి సేకరణ ప్రక్రియలో జాప్యం అవుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ప్రాజెక్టు వేగవంతంగా

మిగతా 3 లో..



## ఓయూ పరిధిలో పరీక్షల తేదీలు ఖరారు

హైదరాబాద్,మే2(సాక్ష్యం):
ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (ఎండీహెచ్ఎం) నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్ లాగ్, ఇంప్రూవ్మెంట్ పరీక్షలను ఈనెల 14వ తేదీ నుంచి, బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ లో బ్యాక్లాగ్ పరీక్షలను ఈనెల 15వ తేదీ నుంచి, దూరవిద్య ద్వారా అందించే ఎంసీఏ, పీజీడీసీఏ, అడ్వాన్స్‌డ్ డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సుల మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్షలను ఈ నెల 15వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీన పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లోలో చూసుకోవాలని సూచించారు.

# సంపాదకీయం

## అమరావతి అద్భుత నగరం కావాలి !

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగాకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లూ కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఎపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడింది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఎపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్ధిలో పెనవేసుకు పోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది. విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారుతాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్యా, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టి పోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఎపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్÷–కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది. అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్కులు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదుపాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు. తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఎపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతందనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.




## అమరావతి అంటే ఒక నగరం కాదు..

# ఒక శక్తి

మొదటిపేజీ తరువాయి..

చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ-అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు- అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన



కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు- అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు- సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ-మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది. దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై కేంద్రమంత్రులు వర్మ, చంద్రశేఖర్, రామ్మోమన్ నాయుడు, గవర్నర్ నజీబ్, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్,మంత్రులు లోకేశ్, కేశవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా, రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

సమాధానం ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషీట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు.
కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు



సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీ-సులు ఇవ్వాలని ఈడీ ఇటీవల ఢిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఛార్జిషీట్‌పై న్యాయబద్ధమైన విచారణ జరిగే సమయంలో ఎప్పుడైనా అవతలి పక్షంవారు తమ వాదనలు వినిపించే హక్కు ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు. దీనిపై తదుపరి విచారణను మే8కి వాయిదా వేస్తున్నట్లు-పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల ఢిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ (ఊ÷ఎస-ıపష ఉసı-షుసశష).. అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ(÷ఎశ ఏశర), రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఆస్తులున్న ప్రాంతాల్లో (ఢిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించింది. కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు- ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లెయింట్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.

## హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.




# కాంగ్రెస్ రంగు తేలిపోయింది

మొదటిపేజీ తరువాయి..

అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుందని హరీశ్ రావు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తయితే జిల్లా మొత్తం సాగు నీటితో సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. బసవేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడానికి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాగు, సాగు నీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీఆర్ఎస్ ఉన్నపుడు వచ్చిన నీళ్ళు ఇప్పుడు ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవారిలో మాజీ ఎంపీటీ-సీ దేశిటి పటేల్, రవి కుమార్, మాజీ సర్పంచ్ తుకారాం, భాస్కరం, సంగశిటి, సంజీవ్, అమృత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి..

సీపోర్టును ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హాజరయ్యారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చూసి కొందరికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు. ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయిందని మోదీ చమత్కరించారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించానని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ అధినాయత్వంతో శశిథరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా థరూర్ తన సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ మధ్య ఓ కేంద్ర మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం మొదలైంది. ఇక, భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిణామాల వేళ ఆయన మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశమైంది. తిరువనంతపురం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన శశి థరూర్ గురించి ప్రధాని నేరుగా ప్రస్తావించడం అరుదైన విషయమని చెప్పవచ్చు. అంతేకాదు ఇప్పుడు శశి థరూర్ బీజేపీలో చేరారా అనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు కేరళలోని కాంగ్రెస్ పార్టీలో థరూర్ స్థానం గురించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో వచ్చాయి. ఇదే సమయంలో థరూర్ తన వ్యక్తిగత ఇమేజ్‌ను పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి వేరుగా ప్రాజెక్ట్ చేస్తున్నారనే అభిప్రాయం బలంగా వినపడుతోంది.



## బీసీల గురించి కిషన్ రెడ్డికి ఏమి తెలుసు?

### మాపై విమర్శలు చేస్తే సహించం
### విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే దానం
### తెలంగాణ ముమ్మాటికీ రోల్ మోడల్ అన్న బీర్ల అయిలయ్య

హైదరాబాద్,మే2(సాక్ష్యం): కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బీసీల గురించి ఏమి తెలుసని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కిషన్‌రెడ్డికి లేదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎక్కడ చేయలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణని రోల్ మోడల్‌గా తీసుకొమ్మన్నారని చెప్పారు. బీసీలం అల్ప సంతోషులమని అన్నారు. విమర్శలు ప్రతి విమర్శలు వల్ల సాధించేది ఏమీ లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఇకపోతే దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కులగణన చేసి రోల్ మోడల్‌గా నిలిచామని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్‌లో బీర్ల ఐలయ్య మాట్లాడారు. సాహోసోపేత నిర్ణయాలతో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. జనగణనలో కులగణన చేస్తామన్న మోదీ కేబినెట్‌కి ధన్యవాదాలు తెలిపారు. దేశం అంత బీసీలకి న్యాయం జరగాలని అన్నారు. ఇక్కడ ఉన్న బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ పాదయాత్రలో ప్రజల సమస్యలు చూసి కులగణన జరగాలని పోరాడారని చెప్పారు. తెలంగాణలో కులగణన రాహుల్ గాంధీ విజన్ అని చెప్పారు. కేంద్రమంత్రి అయ్యి ఉండి కిషన్‌రెడ్డి ఆలోచించి మాట్లాడాలని అన్నారు. ఏ లెక్కల ప్రకారం తమ కులగణన తప్పని కిషన్ రెడ్డి అంటున్నారని నిలదీశారు. రేపు కేంద్రం కులగణన చేసిన తర్వాత ఆ లెక్కలు చూసి చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణని కేంద్రం రోల్ మోడల్‌గా తీసుకున్నందుకు రాష్ట్ర బీజేపీ నేతలకి దిమ్మ తిరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి భారత్‌లో హీరోగా నిలబడటం కేంద్ర మంత్రులు జీర్ణించుకోలేక పోతున్నారని బీర్ల ఐలయ్య అన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న నిజాలు మాట్లాడారని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని గత పదేళ్లలో అభివృద్ధి చేయలేదని అన్న కవిత మాటలను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు కవితకి తలసరి ఆదాయం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కొండలు, గుట్టలు, వెంచర్లకు రైతు రైతుబంధు ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కులగణనలో పాల్గొనలేదని.. అప్పుడు కవితకి సామాజిక న్యాయం ఎందుకు గుర్తుకు రాలేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసినప్పుడు కవిత ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నపుడు కవితకి ఏం గుర్తుకురాదని విమర్శించారు. అధికారం పోయాక సామాజిక న్యాయమని కవిత అంటు-న్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పేదల నాయకుడని అభివర్ణించారు. ఇచ్చిన హామీలని ఒక్కొక్కటి అమలు చేస్తూ బీఆర్ఎస్ కంటే రేవంత్ ప్రభుత్వంలో మంచి పాలన అందిస్తున్నామని చెప్పారు. వరి ఏస్తే ఉరే అని చెప్పి కేసీఆర్ ఫాంహౌస్‌లో వరి పండించినప్పుడు కవితకి రైతులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు వచ్చేవని అన్నారు. గత పదేళ్లు ప్రశ్నించని కవిత తన పార్టీలో ప్రాధాన్యత తగ్గగానే ప్రశ్నించటం ప్రారంభించిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

### కులగణన సర్వేలో రేవంత్ విజయం సాధించారు

హైదరాబాద్,మే2(సాక్ష్యం): కులగణన విషయంలో తెలంగాణ బీజేపీ నేతలకు నిద్ర పట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగిన చర్చలో బీజేపీ, సీపీఐ, బీఆర్ఎస్ కూడా పాల్గొన్నట్లు- తెలిపారు. క్షేత్ర స్థాయికి సర్వే వెళ్ళిందని.. కిషన్ రెడ్డి ఈ విషయం తెలుసుకోవాలన్నారు. ఇంటింటికి అధికారులు వెళ్లి సర్వే చేశారన్నారు. కుల గణనపై కిషన్ రెడ్డి విమర్శలపై స్పందిస్తూ..దీనిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కులగణనలో రేవంత్ సక్సెస్ అయ్యాడు కాబట్టి డైవర్ట్ చేసి బురద జల్లే ప్రయత్నం చేయకండన్నారు. 100 శాతం సర్వే సక్సెస్ ఫుల్ గా జరిగిందని.. గవర్నర్ కూడా ఆమోదముద్ర వేశారన్నారు. అంటే సర్వే సరిగా జరిగింది అనే కదా..? అని అన్నారు. సర్వే జరిగిన నెల రోజుకు కిషన్ రెడ్డి తెలంగాణలో లేరని అనుకుంటా అన్నారు. అందుకే ఆయనకు కుల గణన మీద పూర్తిస్థాయిలో అవగాహన లేదని జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో మీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని.. వాళ్ళు కూడా మద్దతు ఇచ్చినట్లు- తెలిపారు.

# నత్తనడకన ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు

మొదటిపేజీ తరువాయి..

పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు రూ. 400 రోడ్డుపై ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు- చేయాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా.. అన్నారు. ఓల్డ్ సిటీ-, గౌలిగూడ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని తెలిపారు. నిధుల కొరత లేకుండా అవసరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైటెక్ సిటీతో పాటు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని




కోట్ల వ్యయంతో నిర్మితమైన అంబర్‌పేట ÷-లఫైఓవర్‌ను మే 5న కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వంతెన కింద మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ అని.. అభివృద్ధి అంటే కేవలం హై-టె-క్ సిటీ- కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చూసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వంటి సమస్యలు బస్తీల్లో రొటీన్ అయ్యాయన్నారు. నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్స్, రీస్టోరేషన్ తక్షణ చర్యలు స్పష్టం చేశారు. మెట్రో రైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్‌ను విస్తరించాలన్నారు. సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పంపించాలన్నారు.

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ



మొదటిపేజీ తరువాయి..

వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ



శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు బిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటు-ంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉ ంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు- ఉభయ సభలు ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

సూచనలు చేశాం అని చౌద్రీ అన్వర్ ఉల్‌హక్ స్థానిక అసెంబ్లీలో శుక్రవారం వెల్లడించారు. అలాగే స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటు- చేసింది. ఆహారం, ఔషధాలు, ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకు ఈ మొత్తాన్ని కేటాయించినట్లు- ఉల్‌హక్ తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే దొంగదెబ్బతో పీఓకేను తన నియంత్రణలోకి తీసుకున్న పాకిస్థాన్- ఆ ప్రాంత అభివృద్ధిని గాలికొదిలేసింది. ఇండియాపై విద్రోహచర్యలకు పాల్పడేందుకు ఉపయోగపడే ప్రదేశంగానే పీఓకేను పాక్ చూస్తోంది. పీఓకే ప్రధానమంత్రి పీఠం అధిరోహించినవారు ఇస్లామాబాద్ సర్కారు చేతుల్లో కీలుబొమ్మగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా స్థానికుల హక్కులకు రక్షణ కరవవుతోంది. దివాళ అంచున ఉన్న పాకిస్థాన్‌ను స్థానిక తిరుగుబాట్లు-, వరుస ఉగ్రదాడులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ భారత్ అనుకూలవాదం వినిపిస్తోంది. భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ ఇటీవల మాట్లాడుతూ.. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉ ండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తంచేశారు.



## ఏసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి
# హరిరామ్


మొదటిపేజీ తరువాయి..

చంచల్ గూడ జైలుకు తరలించారు. సుమారు రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు- ఏసీబీ అధికారులు గుర్తించారు. హరి రామ్ ఇంటితోపాటు- ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏక కాలంలో 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. గజ్వేల్‌లో భారీగా అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. మార్కుర్‌లో 28 ఎకరాల భూమి, కొండాపూర్ షేక్స్‌పేట్, శ్రీనగర్, మాదాపూర్ ప్రాంతాల్లో ఖరీదైన ఫ్లాట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. పటాన్ చెరువులో 20 గుంటల భూమి, ఆరెకరాల మామిడి తోట, ఫామ్ హౌస్‌ను గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీ భూక్యా హరిరామ్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టు అయిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల మార్పు వ్యవహారంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, ఇందులో హరిరామ్ కీలకపాత్ర పోషించారనే ఆరోపణలు చాలాకాలంగా ఉ న్నాయి. మరోపక్క, కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ నివేదిక ఇటీవల వెలువడింది. ఈ నేపథ్యంలో హరిరామ్ ఇల్లు, జలసౌధ కార్యాలయం, హరిరామ్ బంధువులు, స్నేహితులకు సంబంధించిన ఇళ్లు సహా 14 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ సోదాల్లో ఏసీబీ అధికారులు కళ్లుచెదిరే ఆస్తులను గుర్తించారు. ఏసీబీ ప్రకటన ప్రకారం.. హరిరామ్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉ న్న మర్కూక్ మండలంలోనే 28 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వాణిజ్య స్థలం ఉంది. అంతేకాక, హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్‌లో విల్లాలు, మాదాపూర్, శ్రీనగర్‌కాలనీ, నార్సింగ్‌లో ఫ్లాట్లు- ఉన్నాయి. పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు కూడా ఉ న్నాయి.

# దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

సుగమం కానుంది. ఈ సందర్భంగా చైర్మన్ బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి మూడు విడతల్లో అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల కోసం ఈ నెల 3వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉ ందని వెల్లడించారు. ఆ తర్వాత, ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులను ఈ సమయంలో ఎంచుకోవచ్చు. మొదటి దశ సీట్ల కేటాయింపు మే 29న జరుగుతుంది. ఇక, మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 1057 డిగ్రీ కళాశాలలు ఉండగా, వీటిలో 987 కళాశాలలు దోస్త్ పరిధిలోకి వస్తాయి. మిగిలిన 70 కళాశాలలు ఈ ప్రక్రియలో పాల్గొనవు. ఈసారి ప్రవేశాల ప్రక్రియలో బకెట్ సిస్టమ్ ఉంటు-ందని చైర్మన్ తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయి. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో మొత్తం 4,67,456 సీట్లు అందుబాటులో ఉ న్నాయని అధికారులు వెల్లడించారు.



**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders,in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://csbegold.auctiontiger.net on 13th May 2025 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discreation of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs.

| S. No. | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 01/05/2025 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | **VIJAYAWADA** | | | | |
| 1 | Pokala Sri Lakshmi P | 4137351 | 007 | 41,99,534.18 | 708.10 |
| 2 | Kanithi Sai Kiran | 7541687 | 007 | 4,26,698.40 | 77.90 |
| | **RAJAMUNDRY** | | | | |
| 3 | Batchu Chinavenkata Raidu | 3390987 | 002 | 99,545.79 | 18.10 |
| 4 | Relangi Anil Kumar | 8133173 | 001 | 91,480.00 | 15.70 |
| | **VISAKHAPATNAM** | | | | |
| 5 | Hemantha Ravi Kumar Singireddy | 3948367 | 024 | 12,49,145.70 | 276.10 |
| 6 | Peddoju Betshba Rani | 4126035 | 013 | 32,57,207.93 | 583.80 |
| 7 | Buddha Balajee | 4353578 | 001 | 31,789.00 | 5.50 |
| 8 | Avch Satyavathi | 7569037 | 001 | 6,64,156.50 | 113.00 |
| 9 | Ganagalla Rambabu | 7688824 | 001 | 48,567.00 | 8.30 |
| | **VIZIANAGARAM** | | | | |
| 10 | Grandhi Satya Narayana | 4585184 | 001 | 1,03,426.00 | 18.70 |
| | **RAMACHANDRAPURAM** | | | | |
| 11 | Achanta Gopala Krishna | 4327701 | 004 | 3,21,077.25 | 54.20 |
| 12 | Donipudi Rama Krishna | 4472386 | 001 | 2,56,252.00 | 39.20 |
| 13 | Maroju Veera Veni | 4542626 | 002 | 1,08,925.00 | 18.90 |
| 14 | Potula Narendra | 7668615 | 001 | 44,930.00 | 7.70 |
| 15 | Gollavilli Bhanu Chandrika Devi | 8131120 | 002 | 1,50,863.00 | 26.30 |
| | **NIDADAVOLU** | | | | |
| 16 | Chelluri Dhana Lakshmi | 7510574 | 002 | 1,15,981.50 | 20.20 |
| 17 | Kayala Naga Durga | 8120717 | 001 | 86,832.00 | 15.80 |
| 18 | Palli Raju | 8131066 | 003 | 1,35,855.00 | 23.40 |
| | **ELURU** | | | | |
| 19 | Donepudi Vara Kumar | 7688958 | 001 | 1,19,624.34 | 21.40 |
| | **ANAKAPALLE** | | | | |
| 20 | Mailapalli Santoshi Kumari | 8129841 | 001 | 74,175.75 | 12.50 |
| 21 | Shaik Chaitnya | 8136319 | 001 | 33,065.00 | 5.60 |
| | **ANANTAPUR** | | | | |
| 22 | Madhapuram Ramanjineyulu | 7511566 | 001 | 1,74,770.11 | 31.00 |
| | **SALUR** | | | | |
| 23 | Maradana Chinna Sankara Rao | 4562470 | 006 | 14,18,420.99 | 261.30 |
| | **ONGOLE** | | | | |
| 24 | Kondhuri Jyothi | 7404976 | 009 | 31,95,064.95 | 564.70 |
| | **GAJUWAKA** | | | | |
| 25 | Jammu Rambabu | 4362113 | 001 | 72,770.94 | 16.50 |
| 26 | Matha Gopi | 7477373 | 001 | 96,559.49 | 16.50 |
| | **CHODAVARAM** | | | | |
| 27 | Aadi Giribabu | 7742483 | 001 | 79,378.00 | 14.90 |
| | **PEDAGUMMALURU - ADDAROAD** | | | | |
| 28 | Kesaboyina Narendra | 4654326 | 006 | 6,57,091.23 | 125.60 |
| 29 | Gurram Siva | 7441538 | 006 | 6,02,349.37 | 99.02 |
| | **YELAMANCHILI** | | | | |
| 30 | Surisetti Sundararao | 4826471 | 002 | 3,48,307.50 | 58.36 |
| | **S KOTA** | | | | |
| 31 | Kerri Hemalatha | 4353755 | 002 | 8,57,832.70 | 150.50 |
| 32 | Shek Laxmi | 4489094 | 001 | 56,247.00 | 9.90 |
| 33 | Nothala Yernamma | 4579963 | 001 | 45,057.00 | 8.50 |
| 34 | Polamarasetti Jaggarao | 4799793 | 003 | 2,77,077.00 | 56.00 |
| | **KOTHAVALASA** | | | | |
| 35 | Chinni Krishna Prasad | 4495573 | 002 | 1,20,412.00 | 22.80 |
| 36 | Lenka Venu Sri | 4575608 | 003 | 3,52,161.80 | 69.60 |
| | **SABBAVARAM** | | | | |
| 37 | Gedala Bhaskara Rao | 4451904 | 002 | 1,09,905.46 | 20.10 |
| 38 | Bobbili Narayana Murthy | 4552352 | 001 | 1,39,322.16 | 27.80 |
| 39 | Thambari Thrinadh | 4947173 | 001 | 33,587.00 | 5.70 |
| | **RAVULAPALEM** | | | | |
| 40 | Dangeti Hema Kumar | 4561961 | 003 | 2,34,756.00 | 41.00 |
| 41 | Merugupuvvu Sreenu | 4619241 | 004 | 2,37,088.39 | 44.40 |
| 42 | Gandham Yacob | 4667474 | 002 | 2,61,068.14 | 46.30 |
| 43 | Guttula Kanthirekha | 4833134 | 001 | 93,220.00 | 16.00 |
| 44 | Karri Ashok Reddy | 4933438 | 002 | 21,17,730.23 | 341.20 |
| 45 | Rayudu Uday Krishna Kumar | 4947674 | 001 | 55,831.00 | 10.60 |
| 46 | Kadali Venkata Manga Lakshmi | 7472775 | 003 | 3,06,402.29 | 56.70 |
| 47 | Padam Srinivasarao | 7530241 | 001 | 41,484.00 | 7.10 |
| 48 | Petta Kishor | 7532355 | 001 | 39,628.00 | 6.80 |
| 49 | Kunche Pradeep | 7717090 | 003 | 2,43,002.00 | 43.10 |
| 50 | Tsama Vara Prasad | 7841628 | 002 | 9,30,807.00 | 151.50 |
| 51 | Pothula Narayanarao | 8109423 | 001 | 43,996.00 | 7.55 |
| 52 | Pulidindi Sowmya | 8124501 | 001 | 58,165.17 | 10.60 |
| | **SUNKARAPALEM** | | | | |
| 53 | Illa Srinu | 4693880 | 003 | 1,63,644.00 | 32.00 |
| | **SRIKAKULAM** | | | | |
| 54 | Bone Sujatha | 4408168 | 004 | 3,76,660.83 | 76.90 |
| | **KOTHAPETA** | | | | |
| 55 | Pappula Sreenivasarao | 7609623 | 001 | 94,396.42 | 16.20 |
| 56 | Yadala Durga Prasad | 7695004 | 002 | 1,98,440.00 | 34.20 |
| | **ANAPARTHI** | | | | |
| 57 | Guttula Srinivas | 4553919 | 001 | 50,402.00 | 8.52 |
| 58 | Kuramdasu Rajeswari | 4567106 | 001 | 28,335.25 | 5.20 |
| 59 | Grandi Lakshman Rao | 4725312 | 002 | 3,74,818.98 | 65.50 |
| 60 | Gandi Srinivas | 4898759 | 004 | 5,93,238.75 | 99.70 |
| 61 | Toram Chandravathi | 7927795 | 001 | 52,225.83 | 8.90 |
| 62 | Bailapudi Adhi Laxmi | 8121040 | 002 | 1,82,674.00 | 31.20 |
| 63 | Mandelli Papa | 8135302 | 001 | 47,228.00 | 8.00 |
| 64 | Nokki Sudhakar | 8135787 | 001 | 82,630.00 | 14.50 |
| 65 | Mallidi Ramareddy | 8138922 | 002 | 4,49,123.00 | 75.00 |
| | **JAGGAMPETA** | | | | |
| 66 | Challa Nanaji | 4757511 | 002 | 5,19,609.00 | 88.30 |
| 67 | Pinisetti Venkatesh | 4763588 | 001 | 63,666.67 | 11.00 |
| 68 | Kodinagula Veera Venkata Satyanarayana | 7574427 | 001 | 1,10,967.00 | 19.40 |
| 69 | Routhupudi Samuelraju | 7728874 | 001 | 60,583.00 | 10.70 |
| 70 | Dantha Rupa | 8108359 | 001 | 31,699.00 | 5.70 |
| | **TANUKU** | | | | |
| 71 | Tadi Bhanuji Rao | 4533913 | 003 | 10,53,955.80 | 178.40 |
| 72 | Muppidi Dorababu | 7715289 | 002 | 96,629.60 | 17.20 |
| 73 | Savathani Nagaraju | 7767181 | 001 | 45,654.00 | 7.50 |
| 74 | Tatakuntla Ravikumar | 7837633 | 001 | 1,13,090.00 | 19.40 |
| 75 | Boddani Naveen | 7872265 | 002 | 95,550.00 | 17.00 |
| 76 | Goteti Srinivasarao | 8137919 | 002 | 1,25,324.00 | 21.50 |
| | **YELESWARAM** | | | | |
| 77 | Moturi Jayasri | 7539329 | 001 | 63,570.00 | 11.50 |
| 78 | Jartha Veera Babu | 7792045 | 003 | 2,11,090.00 | 40.10 |
| 79 | Mamidi Durga | 7954926 | 001 | 28,896.00 | 5.20 |
| 80 | Setti Ashok Kumar | 8123715 | 001 | 1,27,609.60 | 22.50 |
| 81 | Chandaka Ramanamma | 8125104 | 001 | 55,260.00 | 9.80 |
| | **AMADAVALASA** | | | | |
| 82 | Pulletikurthi Trinadha Rao | 4948438 | 001 | 35,313.00 | 6.70 |
| 83 | Gudla Kishor | 4951434 | 001 | 48,118.00 | 8.26 |
| | **DEVARAPALLI** | | | | |
| 84 | Kondapalli Venkatesh | 7550934 | 006 | 5,56,521.61 | 96.80 |
| | **KADIYAM** | | | | |
| 85 | Dulla Veera Venkata Satya | 4525569 | 001 | 53,148.00 | 9.10 |
| 86 | Ganta Sai | 4761393 | 001 | 46,800.00 | 8.00 |
| 87 | Sayed Valli Jaani | 4937477 | 001 | 60,046.00 | 10.30 |
| 88 | Konala Rajesh Kumar | 4948700 | 003 | 1,32,613.00 | 26.70 |
| 89 | Vakalapudi Avinash | 4951810 | 001 | 27,565.00 | 5.60 |
| 90 | Kadagala Rambabu | 7189527 | 002 | 1,76,472.00 | 32.20 |
| | **KOTHAKOTA** | | | | |
| 91 | Botcha Kumari | 4783530 | 001 | 64,109.00 | 11.60 |
| 92 | Kedarisetti Yamini | 4938871 | 002 | 1,07,887.00 | 19.40 |
| 93 | Ballanki Eswaramma | 4944325 | 002 | 1,03,199.00 | 18.50 |
| 94 | Muramurla Laxman Rao | 4945908 | 001 | 89,435.00 | 15.20 |
| 95 | Vara Manga Tayaru | 7758430 | 002 | 1,16,185.00 | 19.20 |
| | **VADLAPUDI** | | | | |
| 96 | Mindi Kumar | 8114311 | 002 | 14,13,304.00 | 235.30 |
| | **RAYAVARAM** | | | | |
| 97 | Donipudi Rama Krishna | 4472386 | 001 | 88,150.00 | 15.00 |
| 98 | Dokuburra Naveen | 4617499 | 001 | 47,286.00 | 8.00 |
| | **UPPADA** | | | | |
| 99 | Kare Suguna | 7592435 | 004 | 3,50,385.11 | 68.40 |
| 100 | Arjilli Srinu | 8114884 | 001 | 40,785.00 | 7.00 |
| 101 | Penupothu Chittibabu | 8118455 | 003 | 1,70,617.00 | 34.70 |
| 102 | Nakka Sriram | 8128772 | 001 | 92,011.50 | 15.60 |
| 103 | Surada Efrayam | 8131046 | 001 | 69,771.00 | 13.00 |
| 104 | Ganta Mani | 8140962 | 001 | 39,053.00 | 6.80 |
| | **MUMMIDIVARAM** | | | | |
| 105 | Reddy Suryalaxmi | 8138546 | 001 | 85,627.00 | 14.70 |
| | **PERURU** | | | | |
| 106 | Pithani Durgini Ravi Teja | 4637222 | 001 | 58,291.00 | 10.00 |
| | **THEKKALI** | | | | |
| 107 | Kurakula Venkatarao | 4864371 | 001 | 33,092.00 | 8.30 |
| | **AMBAJIPETA** | | | | |
| 108 | Guttula Veera Venkata Satyanarayana | 4615545 | 001 | 93,003.00 | 16.60 |
| 109 | Vara Jayaraju | 4634327 | 001 | 28,579.75 | 4.80 |
| 110 | Nandula Trimurthlu | 4684218 | 001 | 38,468.51 | 7.10 |
| 111 | Kamisetti Padma | 4744550 | 002 | 7,12,680.32 | 119.10 |
| 112 | Guttula Venkata Satyavathi | 8133617 | 002 | 2,60,017.00 | 45.00 |
| | **CHILAKALURIPETA** | | | | |
| 113 | Kasiniboina Nagaraju | 4825692 | 002 | 2,14,893.54 | 40.15 |
| | **GANNAVARAM** | | | | |
| 114 | Medurichakravarthula Jayasri | 7833708 | 004 | 7,80,502.24 | 135.40 |
| | **BOBBILI** | | | | |
| 115 | Yajjala Bhaskararao | 8124878 | 001 | 1,89,032.81 | 33.70 |
| | **DRAKSHARAMA** | | | | |
| 116 | Nama Siva Kumar | 4949368 | 001 | 83,687.00 | 14.40 |
| | **GAJAPATHINAGARAM** | | | | |
| 117 | Miriyala Meenakshi | 4942193 | 001 | 44,955.00 | 8.00 |
| | **NARASANNAPETA** | | | | |
| 118 | B Santosh Kumar | 4843000 | 001 | 65,398.00 | 11.20 |
| 119 | Sindiri Venugopal | 7925430 | 003 | 1,34,069.00 | 23.50 |
| | **ARASAVILLI ROAD** | | | | |
| 120 | Kshatri Vinod Kumar Singh | 4709627 | 003 | 1,97,194.91 | 35.60 |
| 121 | Pasupureddy Lakshmana Rao | 4761231 | 002 | 1,13,678.00 | 21.00 |
| | **KOVVURU** | | | | |
| 122 | Shaik Mahaboob Shakir | 4871923 | 001 | 1,21,105.00 | 20.90 |
| 123 | Kappala Chanti | 4938497 | 001 | 32,842.00 | 5.70 |
| 124 | Pillarisetti Sai Kumari | 7998096 | 001 | 64,001.00 | 11.00 |
| 125 | Muniswamy Durga Prasad | 8116975 | 001 | 64,030.00 | 11.20 |
| | **TALLAPUDI** | | | | |
| 126 | Desabatthula Rajesh | 4676628 | 001 | 76,306.00 | 13.10 |
| 127 | Dukka Jagadish | 4946393 | 001 | 59,082.00 | 10.00 |
| | **NELLIMARLA** | | | | |
| 128 | Chilla Eswararao | 4767327 | 002 | 1,64,830.00 | 30.20 |
| 129 | Bellana Ramakrishna | 4924564 | 002 | 2,23,898.00 | 41.27 |
| 130 | Golagana Adilaxmi | 4938460 | 001 | 56,209.50 | 10.40 |
| 131 | Korada Eswar Rao | 4947650 | 001 | 1,12,866.00 | 20.12 |
| | **CHAGALLU** | | | | |
| 132 | Basimsetti Satyaveni | 4938076 | 001 | 47,310.00 | 8.10 |
| 133 | T V N S S V Prasad | 4941587 | 002 | 1,53,596.00 | 26.30 |
| 134 | Arigela Suryakumari | 4941878 | 001 | 27,785.00 | 4.77 |
| 135 | Ravuri Durga | 4943975 | 002 | 77,138.00 | 14.40 |
| 136 | Donga Veera Venkata Sateesh | 7657378 | 001 | 41,401.00 | 7.10 |
| 137 | Tota Ramanjaneyulu | 8131039 | 002 | 1,61,614.00 | 28.10 |
| | **VEERAVASARAM** | | | | |
| 138 | Kottu Sai Babu | 4804309 | 002 | 1,68,712.32 | 28.78 |
| 139 | Chennu Bala Subrahmanyam | 7850645 | 001 | 39,746.66 | 6.92 |
| 140 | Sakamuri Charan Sai Venkata Satyanarayana | 8118101 | 001 | 30,676.96 | 5.02 |
| | **BICCAVOLU** | | | | |
| 141 | Bailapudi Kondababu | 8134688 | 001 | 70,508.00 | 12.00 |
| | **GOKAVARAM** | | | | |
| 142 | Gortha Bapiraju | 4870135 | 001 | 1,15,815.00 | 19.74 |
| 143 | Unukuri Babulu | 7861719 | 001 | 1,97,615.00 | 40.12 |
| | **BOMMURU** | | | | |
| 144 | Ardhala Anand Kumar | 4764841 | 001 | 29,309.94 | 4.90 |
| | **KORUKONDA** | | | | |
| 145 | Pita Satyaveeravenkatalakshmi | 4800619 | 002 | 1,38,390.50 | 23.93 |
| 146 | Ketha Lova Raju | 4820549 | 004 | 3,62,269.36 | 70.53 |
| 147 | Gudhimellatirumala Devi Chandrika | 7339935 | 001 | 1,67,358.96 | 28.60 |
| | **VEMULAVALASA** | | | | |
| 148 | Venni Sasi Bhusana Rao | 4947937 | 001 | 1,37,960.00 | 25.60 |
| | **SEETHANAGARAM** | | | | |
| 149 | Chidipi Balakrishna | 4949666 | 003 | 1,66,306.00 | 28.62 |
| 150 | Shaik Basha | 7733203 | 001 | 98,542.17 | 16.79 |
| | **TAGARAPUVALASA** | | | | |
| 151 | Venni Sasi Bhusana Rao | 4947937 | 001 | 56,019.00 | 10.00 |
| | **MORAMPUDI** | | | | |
| 152 | Setti Ashok Kumar | 8123715 | 001 | 71,433.60 | 14.50 |
| | **KUKATPALLY** | | | | |
| 153 | S Surender Choudary | 2744392 | 344 | 2,46,43,581.82 | 5,170.00 |
| 154 | Raja Ram Prajapat | 3785761 | 354 | 2,55,83,965.35 | 5,309.13 |
| | **WARRANGAL** | | | | |
| 155 | Barmavath Raju | 4691115 | 001 | 75,772.00 | 15.30 |
| 156 | Praveen Bhukya | 4951728 | 001 | 46,249.00 | 11.10 |
| 157 | Emmadi Madhavi | 5043875 | 001 | 2,57,515.66 | 44.00 |
| 158 | Racharla Sai Babu | 7406240 | 001 | 1,25,028.81 | 24.10 |
| | **STATION GANPUR** | | | | |
| 159 | Royyala Pavan Kalyan | 4569938 | 004 | 5,04,159.35 | 100.70 |
| | **ASWARAOPETA** | | | | |
| 160 | Rajamundry Danamma | 7730987 | 002 | 4,14,969.50 | 332.10 |
| | **KARIMNAGAR** | | | | |
| 161 | Moguloji Prashanth | 7715948 | 001 | 58,247.34 | 10.10 |
| 162 | Vengalapu Vijay Kumar | 7717762 | 003 | 6,27,353.83 | 108.80 |
| | **MULUGU** | | | | |
| 163 | Shanigaram Madhukar | 4945773 | 001 | 78,690.00 | 14.40 |
| | **ETURUNAGARAM** | | | | |
| 164 | Salluri Naresh | 4779481 | 003 | 1,91,137.31 | 33.80 |
| | **MANUGURU** | | | | |
| 165 | Akula Narsimha Rao | 4947604 | 003 | 2,88,749.51 | 53.80 |
| | **TEKULAPALLI** | | | | |
| 166 | Kalyani Sandhya Rani | 4911048 | 001 | 1,41,958.86 | 26.00 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://csbegold.auctiontiger.net.

A P & Telangana | 03.05.2025 Sd/- Authorized Officer, CSB Bank

## రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ యాదాద్రి భువనగిరి

### జిల్లా అధ్యక్షుడిగా గౌర బీరప్ప

యాదాద్రి భువనగిరి, మే 02 (సాక్ష్యం)
రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ ఎల్ డి) పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన గౌర బీరప్ప నియమితులయ్యారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ..రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నాపై నమ్మకంతో నన్ను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో స్కాలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా విశ్వవిద్యాలయాల సమస్యల పైన అనేక రకాల పోరాటాలు చేశానని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశానని అన్నారు. చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా ఉన్నానని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆహ్వానం మేరకు గత గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కోఆర్డినేటర్ గా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశానని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోని పెద్దలు పట్టించుకోకపోవడం, ప్రాధాన్యతను ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీని విడాల్సి వచ్చిందని అన్నారు. రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ ఆహ్వానం మేరకు ఆర్ ఎల్ డి పార్టీలో చేరానని తెలిపారు. నన్ను గుర్తించి నాకు రాష్ట్ర అధికార ప్రతినిధి గా, జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. జిల్లాలోని అన్ని మండలాలలో, గ్రామాలలో కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు అందజేత

చిట్యాల మే 02(సాక్ష్యం)బీ
డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మల్లం యాదయ్య 29వ వర్ధంతి



సందర్భంగా నిర్వహించిన వాలిబాల్ పోటీలో గెలిచినా ఏకలవ్య టీమ్ మొదటి బహుమతి మూడు వేలు,రెండవ బహుమతి రెండు వేల రూపాయల కుమారులు మల్లం స్వామి,మల్లం మహేష్ అందచేయడం జరిగింది. ఈ పోటీలకు సహకరించిన క్రీడాకారులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎక్స్ ఎంపీటీసీ అరూరి శ్రీనివాస్,డి వై ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు కూనూరు గణేష్, ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్,డి వై ఎఫ్ ఐ మాజీ నాయకులు దేశబోయిన నరసింహ, దేశబోయిన లింగస్వామి,నాతి కిరణ్,గోలి సాయి కిరణ్,ఆడెపు రమేష్,అరూరి పవన్, సురకంటి బుచ్చిరెడ్డి, సురకంటి మోహన్ రెడ్డి, మేడి మనోజ్,కూరాకుల బాలు, గడ్డం నర్సి రెడ్డి,అంతటి ఆది ప్రకాష్, యశ్వంత్,మామిడి రాములు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పై పోరాడాలి: తుమ్మల వీరారెడ్డి

చిట్యాల మే02(సాక్ష్యం)బీ
ఎనిమిది గంటల పని దినాల కోసం ఎంతో మంది కార్మికులు ప్రాణ త్యాగం చేసిన ఫలితంగా సాధించిన పని గంటలను నేటి పాలకులు యాజమాన్యాలకు అనుకూలంగా చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో శుక్రవారం రాత్రి సిపిఎం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి వీరారెడ్డి మాట్లాడారు. అమెరికా లోని చికాగో నగరంలో



జరిగిన రోజుకు ఎనిమిది గంటల పని దినాల మహత్తర పోరాటంలో ఎర్రజెండా పుట్టిన రోజును మేడే 1 గా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నదని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ,ఆ నిర్ణయాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. వారితో పాటు గ్రామ సెంటర్ లో ఏర్పాటు చేసిన సిపిఎం జెండాను ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, తుమ్మల పద్మ, మండల నాయకులు ఐతరాజు నర్సింహా,లడే రాములు, కోనేటి రాములు, ప్రజా నాట్య మండలి జిల్లా కమిటీ సభ్యురాలు విజయ, పార్టీ నాయకులు రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, గ్రామ శాఖ కార్యదర్శి వీరమళ్ళ వెంకటేశ్,సహాయ కార్యదర్శి దేశపాక సైదులు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు పార్వతమ్మ, జయమ్మ, విష్ణుమూర్తి, గణేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఉరుమడ్ల గ్రామంలో కూడా మేడే సందర్భంగా డప్పు వాయిద్యాలతో,కోలాట నృత్యాలతో ప్రదర్శన నిర్వహించి ఎర్రజెండా లను ఎగురవేశారు.

# తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం తెస్తాం: రుద్రవరం యాదగిరి

### చిట్యాల మండలంలో పలు గ్రామాలలో జెండా టీడీపీ ఆవిష్కరణ

### బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ కృషి

చిట్యాల మే 02 (సాక్ష్యం)
నకిరేకల్ గడ్డపై తెలుగుదేశం పార్టీ



జెండా ఎగరవేస్తామని నకిరేకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు రుద్రవరం యాదగిరి అన్నారు. శుక్రవారం నాడు చిట్యాల మండలంలోని వట్టిమర్తి,గుమ్మల బావి,వణిపాకల,శివనేనిగూడెం, వెలిమినేడు గ్రామాలలో టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కూడు,గూడు,గుడ్డ అనే నినాదంపై ఆనాడు పేదవాడి అభ్యున్నతి కోసం నందమూరి తారక రామారావు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన నిలబడింది తొమ్మిది నెలల్లో అధికారంలోకి రాగానే భారతదేశంలోని ఎక్కడా లేని విధంగా ఇక్కడ పేదవాడికి రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు అలాగే ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని అన్నారు. ముఖ్యంగా పార్టీ ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి కార్యకర్త ప్రతి పేదవాడు కోరుకుంటున్నాడని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో తెలుగుదేశం పార్టీ అభిమానులు ఉన్న నాయకత్వం లోపంతో ఈరోజు బయటకురాని కార్యకర్తలు ఎందరో ఉన్నారు కానీ ఈరోజు ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేస్తాము తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు చిన్న సమస్య వచ్చినా మేము ఉన్నాము అంటూ అండగా నిలబడతామని అన్నారు.



రాబోయే రోజుల్లో అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన తిరిగి పార్టీని బలోపేతం చేసి వచ్చే ప్రతి స్థానిక ఎన్నికలలో కచ్చితంగా పోటీ చేస్తాం నకిరేకల్ గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు కొంపల్లి అశోక్,జినుకల లింగస్వామి,నార్కెట్ పల్లి అధ్యక్షులు బండారపు శివ, పార్లమెంట్ మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య,పార్లమెంట్ ఏసి సెల్ నాయకులు చింత లక్ష్మణ్, మాజీ మండల కార్యదర్శి చింత రాజు,అమరోజు ఉపేందర్,మేడి లింగయ్య నూనె అంజయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడే " ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం "..

**తాటాకుచప్పులతో " పత్రిక స్వేచ్ఛ " ను ఆపలేవు కలెక్షన్ బాబు**

**ఐక్యతబలం కోల్పోయి " పత్రికా స్వేచ్ఛ " ప్రమాదంలో పడింది**

**నీ ఊసరవెల్లి రాజకీయలకు.. చరమగీతం తథ్యం..?**

**స్వేచ్ఛ,విలువల పట్ల ప్రతి పౌరుడుకు అవగాహనా కల్పించాలి**

**ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ స్థితిగతులను పర్యవేక్షించాలి**

**స్వేచ్ఛ కలిగిన మీడియాను భౌతికదాడుల నుంచి రక్షించడం**

**పత్రికా నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పాత్రికేయులకు ఘన నివాళి**

**నియోజకవర్గ కేంద్రాలలో " ప్రెస్ క్లబ్ " భవన నిర్మాణాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి..!**

ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జీ, సాక్ష్యం :

ప్రపంచవ్యాప్తంగా ఉన్న పత్రికా స్వేచ్ఛను అంచనా వేయడం,దానిని రక్షించడం. విధుల్లో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళి అర్పించడం అనేవి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం లక్ష్యాలు.. ప్రజాస్వామ్య దేశాలల్లో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రజాస్వామ్యానికి మూలస్తంభంగా నిలుస్తాయి. కానీ నేడు పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలో పడింది. మీడియా పై నియంత్రణకు ప్రభుత్వాలు, ఉగ్రవాద సంస్థలు ఆంక్షలు విధిస్తున్నాయి. మీడియాపై దాడులకు తెగిస్తున్నాయి. పత్రికల గొంతు నొక్కేయడానికి ప్రయత్నిస్తున్నాయి. పాత్రికేయుల రహస్య మూలాల గుర్తింపు బహిర్గతం చేయాలని వారిని వేధిస్తున్నారు. నేడు పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా ఓ ప్రత్యేక కథనం... పత్రికా స్వేచ్ఛ సూచీలో భారతదేశం 133వ స్థానంలో ఉంది. నిజాలు నిర్భయంగా ర్రాసినా..అవినీతి, పర్యావరణ విధ్వంసం,మత మౌఢ్యం వంటి అంశాలు గురించి రాసిన పాత్రికేయులు వేధింపులకు గురవుతున్నారు. రాజకీయ విధేయత ప్రదర్శించకపోయిన ప్రభుత్వాలు పాత్రికేయలను రాచి రంపాన పెడుతున్నాయి. పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు,దాని పై అవగాహన కల్పించటానికి ఏటా మే మూడో తేదీన అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా పాటించాలని యునెస్కో పిలుపునిచ్చింది. ప్రపంచంలో ప్రభుత్వాల పాలన సజావుగా కొనసాగుతుందంటే అందులో పత్రికల పాత్ర కీలకం. ప్రభుత్వానికి ఉండే మూడు అంగాలు (లెజిస్లేచర్,ఎగ్జిక్యూటీవ్,జ్యుడీషియల్) తో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు పత్రికా స్వేచ్ఛ ఎంతో అవశ్యకం. అందుకే దీన్ని నాలుగవ స్తంభంగా పేర్కొన్నారు. 1729–1797ల మధ్య జీవించిన ఆంగ్లో ఐరిష్ పొలిటికల్ థియరిస్ట్ ఎడ్మండ్ బ్రూక్ మొదటిసారిగా పత్రికలను ఉద్దేశించి శక్తి అన్న పదాన్ని ప్రయోగించాడు. ఇంతటి ప్రాముఖ్యం ఉన్న పత్రికా స్వేచ్ఛపై కొన్ని దేశాల్లో ఇంకా ఆంక్షలు కొనసాగుతూనే ఉ




న్నాయి. విధి నిర్వహణలో భాగంగా ఎందరో జర్నలిస్టులు బలయ్యారు. 1993లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటన చేసింది. అంతకు రెండేండ్ల ముందు 1991లో ఆఫ్రికన్ జర్నలిస్టులు ఏప్రిల్ 29 నుంచి మే 3 వరకు నమీబియాలోని విండ్‌హాక్‌లో ఒక సమావేశం ఏర్పాటు చేసి పత్రికా స్వేచ్ఛ పై ఒక కీలక ప్రకటన చేశారు. ఆఫ్రికాలోని అనేక దేశాల్లో సెన్సార్‌షిప్ ఉండేది. పత్రికా స్వేచ్ఛ పై అనేక ఆంక్షలుండేవి. వీటికి నిరసనగా ఆఫ్రికన్ జర్నలిస్టులు మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరపాలని ఐరాస నిర్ణయించింది. అప్పటినుంచి ప్రతి యేటా మే 3వ తేదీన వరల్డ్ ప్రెస్ ఫ్రీడం డే గా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా యునెస్కో 1997 నుంచి ఏటా మే 3వ తేదీన గుల్లెర్మోకేనో వరల్డ్ ప్రెస్ ఫ్రీడం అవార్డులను అందజేస్తున్నది. ప్రమాదపు టంచుల్లో సైతం నిర్భయంగా వ్యవహరించి పత్రికా స్వేచ్ఛకు ప్రతీకగా నిలిచిన జర్నలిస్టులకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు.
ఈ అవార్డు కింద 25,000 అమెరికన్ డాలర్ల నగదు బహుమతిని అందజేస్తారు. గుల్లెర్మోకేనో అనే వ్యక్తి కొలంబియన్‌లోని ఓ పత్రికకు ఎడిటర్ గా పనిచేసేవారు. అతని రాతల వల్ల డ్రగ్ మాఫియా అతనిపై కక్ష గట్టి,1986 డిసెంబర్ 17న దారుణంగా హత్య చేసింది. ఆయన బలిదానం పత్రికా స్వేచ్ఛకు స్ఫూర్తిగా నిలవడంతో ఆయన పేరు మీద గుల్లెర్మోకేనో అవార్డును అందజేస్తున్నారు. ఎలక్ట్రానిక్ మీడియా ఉనికిలోకి రాకముందే పత్రికా స్వేచ్ఛను కాపాడే లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ప్రకటించిన ఈ దినోత్సవం ఇప్పటికీ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగానే పరిగణింపబడుతోంది. రేడియో, ఎలక్ట్రానిక్ మీడియా,వెబ్ మీడియా ఉగ్రరూపం దాల్చిన నేటి పరిస్థితుల్లో పత్రికా రంగాన్ని విస్త తార్థంలో మీడియాగా పరిగణిస్తున్నారు. అంటే.. దీనిని మనం పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా కాక.. మీడియా స్వేచ్ఛా దినోత్సవంగా అనువదించుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు సామాజిక మాధ్యమాల వల్ల ఎంత ఉపయోగముందో అంతే స్థాయిలో దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. సమాచార మార్పిడి,భావాజాల ప్రచారం కోసం వినియోగించేవారు కొందరైతే..కొందరు దుర్వినియోగం చేస్తుండడం కూడా గమనించవచ్చు. వ్యక్తిగత దుష్ప్రచారం,సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడడం వంటివి ఇందులో భాగమే. సోషల్ మీడియా వినియోగం పై సరైన అవగాహన లేకపోవడం వల్ల పిల్లలు సెక్సువల్ అబ్యూజ్‌కి గురైన సందర్భాలు లేకపోలేదు. సోషల్ మీడియా ద్వారా అపరిచితులతో సైతం సంబంధాలు ఏర్పడుతుండడంతో వాళ్లని నమ్మి మోసపోతున్న వాళ్లు వేల సంఖ్యలో ఉంటారు. ఇలా సైబర్ క్రైం శాతం పెరిగింది కూడా కాదనలేని నిజం...
కొసమెరుపు :– చాటకు చప్పులతో పత్రిక స్వేచ్ఛను అపలేవు కలెక్షన్ బాబు..ఇది తెలుసుకుండే రోజు నీకు అతి తొందర్లోన్నే ఉందన్ని " ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం " కంచర్ల నాగేశ్వరరావుగౌడ్ అనబడే నేను నీకు తెలియజేస్తున్నాను.

## మచ్చ బొల్లారం డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే

అల్వాల్ సర్కిల్ మే 2 (సాక్ష్యం న్యూస్)
మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ లోని పార్చ్యున్ ఎంక్లేవ్ లో మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఉన్నతాధికారులు స్థానిక కాలనీవాసులతో కలిసి పర్యటించారు ఎమ్మెల్యే కాలనీవాసులతో కలిసి డ్రైనేజ్ అవుట్లెట్ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో డ్రైనేజీ అవుట్ లెట్ సమస్య తీవ్రం గా ఉందని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆ ప్రాంతాన్ని వివిధ శాఖల ఉన్నత అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానిక కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం వివిధ హై రైజ్ బిల్డింగ్ ల సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల ద్వారా వదిలిన మురుగునీరు అంత రోడ్లపైకి చేరడంతో ఫార్చ్యున్ ఎన్క్లేవ్ కాలనీ వాసులకు దారి లేకుండా మురుగు నీరు అంత రోడ్లపై నిలిచి ఉండడం తో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని ముఖ్యంగా చిన్నపిల్లలు, స్కూలుకు వెళ్లాలన్నా, గర్భిణీ స్త్రీలు హాస్పిటల్స్ కి వెళ్లాలన్నా, సీనియర్ సిటిజన్స్ పనుల పై బయటికి వెళ్లాలన్న చాలా ఇబ్బందులుఎదుర్కొంటున్నామని మహిళలు, కాలనీ వాసులు ఎమ్మెల్యే కు అధికారుల సమక్షంలో తెలిపారు. అధికారులు అవుట్ లెట్ సమస్యను పరిశీలించిన తరువాత పైపులైన్ బాక్స్ డ్రైన్ ఏర్పాటు చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రతిపాదనలు తీసుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఇ . చిన్నారెడ్డి,ఇ.ఇ. శ్రీకాంతి , డి.ఇ. రఘు, జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ , డి.జి.ఎం. రాజు, మేనేజర్ మల్లికార్జున్ , ఎ.ఎం.ఎచ్.వొ. రజిని, ఎలక్ట్రికల్ ఏ.ఈ. లక్ష్మి , వర్క్ ఇన్స్పెక్టర్ అఫ్రోజ్, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, పవన్, సందీప్ రెడ్డి, సతీష్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, శ్రీనివాస్, స్థానిక కాలనీవాసులు గౌతమ్ రాయ్ , సీతారాజు, భుజంగరావు, సోమోజీ, వినోద్, ఖాదర్ హుస్సేన్, సత్య, మన్మథ నాయర్, రవికాంత్, సంతోష్ ,ఫాతిమా, చిత్ర రఘురాం, వాసవి, రాజు ప్రియ, లావణ్య, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కంటోన్మెంట్ మే 2 (సాక్ష్యం న్యూస్):
కంటోన్మెంట్ నియోజకవర్గం సికింద్రాబాద్ పరిధి లోని 42 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పికెట్ లోని క్యాంపు కార్యాలయంలో



ఎమ్మెల్యే శ్రీగణేష్ పంపిణీ చేశారు. ఆడపిల్లల పెళ్లిల్లు చేసే తల్లిదండ్రులకు ఖర్చులు భారం కాకుండా ప్రభుత్వం తరపున అందించే సహాయమే ఈ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం అని, గత ప్రభుత్వ కాలంలో ఈ చెక్కులు చాలా ఆలస్యంగా వచ్చేవని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత వేగంగా చెక్కులను పంపిణీ చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏ మంచి పనిచేసినా విమర్శలు చేయడం, నిందలు వేయడం ప్రతిపక్షాలు అలవాటు చేసుకున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల పేరుతో కమీషన్లు దండుకొని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చాయని అందుకే హామీల అమలు కాస్త అలస్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా పేదల సంక్షేమం పట్ల మాత్రం వెనకడుగు వేయడం లేదని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యం కేవలం ఆ పార్టీ నాయకుల రీసైక్లింగ్ దందా కే ఉపయోగపడిందని ప్రజలు ఆ బియ్యం తినలేక ఇబ్బంది పడ్డారని అన్నారు. ఇక బిజెపి సన్నబియ్యం తామే ఇస్తున్నామని క్రెడిట్ కోసం పాకులాడుతుందని బిజెపి సన్నబియ్యం ఇస్తే ఆ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఈ పథకం ఎందుకు అమలు చేయట్లేదు అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాల డైవర్షన్ పాలిటిక్స్ లో పడకుండా ప్రజలు తమకు మంచి చేస్తుంది ఎవరో తెలుసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జగద్గురువుల జయంతి వేడుకలు

### జగద్గురువులు శంకరులు, రామానుజుల చరిత్రలను పాఠ్యాంశంగా చేర్చాలి – మోహనకృష్ణ భార్గవ

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ పట్టణంశుక్రవారం రోజున అద్వైత సిద్ధాంతకర్త జగద్గురు ఆదిశంకరాచార్యులు మరియు విశిష్టాద్వైత సిద్ధాంతకర్త భగవత్ రామానుజాచార్యుల జయంతులను పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనగామజిల్లా కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జగద్గురువుల జయంతి వేడుకలను శుక్రవారం రోజున



నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక తత్వవేత్త డాక్టర్ మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో జగద్గురువుల చిత్రపటాలకు విశేష ఆరాధనలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక, ఆధ్యాత్మిక, ధార్మిక చైతన్యానికి జగద్గురువులు ఆదర్శమని అన్నారు. సాక్షాత్ పరమేశ్వర అంశంగా ఉదయించిన ఆదిశంకరులు యావత్ భారతావని పర్యటించి అవైదిక మతాలను ఖండించి ధర్మస్థాపన చేసారని, చతురమ్నాయ పీఠాలను స్థాపించారని, బ్రహ్మసూత్ర భాష్యాలు వంటి అనేక సద్గ్రంధాలను రచించి అందించారని అన్నారు. అందరిలోను అనంత విశ్వంలోను ఉన్నది పరమాత్ముడే అనే అద్వైత సిద్ధాంతాన్ని అందించారని అన్నారు. భగవత్ రామానుజులు ఆదిశేషుడి అంశగా జన్మించి కుల, మత, వర్గ, జాతి బేధం లేకుండా భగవంతుడు అందరివాడు. భగవంతుడి శరణాగతి ముక్తిమార్గంగా విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని, నిమ్న, గిరిజన, దళిత వర్గాలలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపి సమాతామూర్తిగా నిలిచారని అన్నారు. ఇరువురు జగద్గురువులుగా నిత్య స్మరణీయులుగా నిలుస్తారని, వారిని ఆరాధించడం, వారు బోధించిన వైదిక, ధార్మిక మార్గంలో నడవడం మనందరికి కర్తవ్యమని అన్నారు. అంతేకాకుండా వారి జీవిత చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో బోధించాలని అతిపిన్న వయసులో వారు సాధించిన విజయాలు రాబోయే తరాలకు అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజిక కార్యకర్త పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్ :
భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశం మొత్తం కూలగణన మరియు జనగణన చేయాలని తీసుకున్న నిర్ణయాన్నీ స్వాగతిస్తూ. శుక్రవారం



రోజున జనగామ రూరల్ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మర్క ఉపేందర్ గౌడ్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నామాల మహేందర్ గౌడ్ మండల నాయకులు మలోత్ రాజు కర్రే శ్రవణ్ కుమార్ సుంకరి కొమురయ్య పత్తి చంద్రమౌళి బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు తదతరులు పాల్గొన్నారు.

## జూనియర్ జడ్జిగా ఎంపికైన పూస స్నేహ

హైదరాబాద్, సాక్ష్యం న్యూస్ :
హైదరాబాద్ లో ఇటీవలే విడుదలైన జూనియర్ జడ్జి ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచి అతి చిన్న వయసులో జూనియర్ జడ్జిగా ఎంపికైన పూస స్నేహ గంగపుత్రకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి అభినందించిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర అనంతరం రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ పూస స్నేహ తండ్రి ప్రముఖ హైకోర్ట్ న్యాయవాదిగా సేవలు అందిస్తూనే కూతురు జూనియర్



జడ్జిగా ఎంపికకు తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు పూస స్నేహ గంగపుత్ర రానున్న రోజులలో సామజిక కార్యక్రమాలతో పాటు న్యాయవాద విద్య అభ్యసించే నిరుపేద గంగపుత్ర విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ నిరుపేద గంగపుత్రులకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తూ అలాగే పేద వయోవృద్ధుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తూ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు అలాగే ఇదే జూనియర్ జడ్జి ఫలితాల్లో వరంగల్ జిల్లాకు చెందిన అంబటి ప్రణయ గంగపుత్ర జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ గంగపుత్ర సంఘం తరుపున ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## టిటిడి వినూత్న ప్రయోగం

తిరుమల,మే2(సాక్ష్యం): భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు టిటిడి ఓ కొత్త ఫీడ్‌బ్యాక్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇకపై భక్తులు తమ అభిప్రాయాన్ని వాట్సాప్ ద్వారా సులభంగా తెలియజేయవచ్చు.తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే వాట్సాప్‌లో టిటిడి అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది. ఇక్కడ భక్తులు తమ పేరు, విభాగం (అన్నప్రసాదం, శుభ్రత, కల్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజీ, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు మొదలైన వాటిని ఎంచుకోవాలి. అనంతరం, అభిప్రాయం తెలిపేందుకు టెక్స్ట్ లేదా వీడియో ఫార్మాట్ ను ఎంచుకోవచ్చు. సేవా ప్రమాణాన్ని ఉత్తమం, సగటు-మరింత మెరుగుదల అవసరం, లేదా బాగాలేదుగా రేట్ చేయాల్సి ఉంటుంది.

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు : ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే 02,( సాక్ష్యం న్యూస్),
నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు జరగనున్ననీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలయిన కొత్తగూడెంలోని సింగరేణి ఉమేన్స్ కళాశాల,పాల్వంచ లోని టీజీఎస్ డబ్ల్యూ ఆర్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ (బాలికలు), యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు .
అభ్యర్థులంతా అడ్మిట్ కార్డులో సూచించబడిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడుతాయన్నారు. పరీక్షా కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను గానీ,ఆభరణాలను గానీ, షూస్,సాక్స్,బెల్ట్



లు ( చెవి దిద్దులు,క్లిప్పులు,రింగులు, మెట్టెలు,చైన్లు ఇతర ఆభరణాలు మరియు తాళ్ళు,తాయేత్తులు) బ్యాగులు లాంటివి అనుమతించబడవనీ తెలిపారు.ఇలాంటివి ఏమీ లేకుండా అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు.పరీక్ష కేంద్రం ప్రవేశద్వారం వద్ద పురుషులను,స్త్రీలను వేరు వేరుగా క్షుణ్ణంగా తనిఖీ చేస్తారన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు, గుర్తింపు కార్డు , రెండు పాస్పోర్ట్ ఫోటోలు, ఒక పోస్ట్ కార్డు సైజు ఫోటోను తమ వెంట తప్పనిసరిగా తీసుకొని రావలనీ తెలిపారు. పరీక్షా కేంద్రాలు పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయనీ , పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల దూరంలో



ఎవరూ ఉండరాదన్నారు. పరీక్ష రోజున పరీక్షా కేంద్రాలకి దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు,కంప్యూటర్ సెంటర్లు మూసివేయబ డుతాయాన్నారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ప్రతి ఒక్కరిని ముందుగానే బయోమెట్రిక్ ద్వారా చెక్ చేసి,పరీక్ష రాసే సమయంలో వీడియోగ్రఫీ చేయబడుతుందని,పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులకు మంచినీటి సౌకర్యం, అత్యవసర వైద్య సేవలకు గాను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న అభ్యర్థుల కొరకు కొత్తగూడెం బస్టాండు,రైల్వే స్టేషన్ , ప్రధాన కూడళ్లలో,బస్సులు ఆగు స్థలాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకొనుటకై క్యూఆర్ కోడ్ ను అంటించడం జరుగుతుందన్నారు అభ్యర్థులు పరీక్ష రాయడానికి ఎలాంటి పెన్నులు,పెన్సిల్స్ తీసుకురావద్దు.పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు ప్రతి ఒక్కరికి బ్లాక్ బాల్ పెన్ ఇస్తారన్నారు. పరీక్షకు హాజరయ్యు అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు సంబంధించిన ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవన్నారు. ఈ సమావేశంలో అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి..

### భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి.. నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు.. పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే 02,( సాక్ష్యం న్యూస్ ),
ఈనెల ఐదు నుండి 20వ తారీకు వరకు భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ప్రతి దరఖాస్తులకు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని భూసేకరణ జరిగిన



భూముల వివరాల అప్డేట్ చేయాలని, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వాహనకు పటిష్ట కార్యచరణ అమలు చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాదు నుండి భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్ల అమలు, నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో ఆయన, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు , సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మాట్లాడుతూ భూ భారతి చట్టం విధానాల ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయన్నారు.600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలన్నారు.పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్





చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆ స్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, క్షేత్రస్థాయిలో అధికారులు దరఖాస్తులు పరిశీలించి సంతకం చేయడం ద్వారానే లబ్ధిదారులను గుర్తింపు చేపడుతున్నామన్నారు. పేదలలో బహు పేద వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.
ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, కొత్తగూడెం ఆర్డీవో మధు, హౌసింగ్ పీడీ శంకర్,సుజాతనగర్ తహసీల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

# కగార్ ఆపరేషన్ ను వెంటనే నిలిపివేయాలి..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 02,( సాక్ష్యం న్యూస్ )
కగా ర్ ఆపరేషన్ ను వెంటనే నిలిపివేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి అన్నారు. శుక్రవారంమణుగూరు మండలం సిపిఐ పార్టీ కార్యాలయంలో సుధాకర్ అధ్యక్షతన అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కగార్ ఆపరేషన్ పేరుతో ఆదివాసీలని పేద ప్రజల పైన ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, అమాయకమైన ప్రజలను హింసిస్తున్నారని ,వేధిస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నారని, ప్రజల ప్రాణాలను రక్షణ లేకుండా భక్షిస్తున్నారని కగార్ పేరుతో పోలీసులు చేస్తున్న యుద్ధ వాతావరణాన్ని ని వెంటనే నిలుపుదల చేయాలన్నారు.కేంద్ర బలగాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రజాస్వామ్యబద్ధంగా మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని, కగార్ ఆపరేషన్ ని వెంటనే నిలిపివేయాలని, అఖిలపక్ష రాజకీయ పార్టీలు, కుల సంఘాలు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.ఈ అఖిలపక్ష సమావేశంలో పట్టం నారాయణ దొరఆదివాసీ సంగం ఉమ్మడి రాష్ట్రమాజీ అధ్యక్షులు, కాటబోయిన నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం నాయకులు ,మిడిదొడ్ల నాగేశ్వరరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ,మల్లెడి లోకేష్ టిడిపి మండల అధ్యక్షులు, సత్ర పల్లి సాంబశివరావు (సిపిఎం మండల కార్యదర్శి జ్యోతి బసు ఆదివాసీ సేన జిల్లా నాయకులు,సోమేశ్వర గౌడ్, పెనుగొండ సాంబ బీసీ సంఘం నాయకులు,బోయిల్ల వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ పినపాక నియోజకవర్గం ఇంచార్జ్, జంగం మోహన్ రావుసిపిఐ మండల కార్యదర్శి,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్కె సర్వర్, కుటుంబరావు,ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి లక్ష్మి, ఏఐటీయూసీ కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, బోసెట్టి సతీష్, సిపిఎం జిల్లా నాయకులు గోడిశాల రాములు, ఆదిలక్ష్మి (సిపిఐ ఎంఎల్ నాయకులు), (బీసీ సంఘ నాయకులు) నాగారపు సతీష్ కుమార్, సంజీవరెడ్డి (టి యు సి ఐ నాయకులు) పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి దుర్గం ప్రణయ్ కుమార్, ఉపేందర్ , హుస్సేన్ ,తదితరులు పాల్గొన్నారు.



## వివాహేతర బంధంతో భర్త హత్య

### కేసును ఛేదించిన తెనాలి పోలీసులు

గుంటూరు,మే2(సాక్ష్యం): వివాహేతర సంబంధాలు పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్నాయి.. పరాయి వ్యక్తి మోజులో పడి కట్టుకున్నవారిని సైతం కాటికి పంపిస్తున్నారు.. ఈ మధ్య కాలంలో ఇలాంటి కేసులు మరీ ఎక్కువగా వెలుగుచూస్తున్నాయి.. తాజాగా, గుంటూరు జిల్లాలోనూ వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ వివాహిత ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది .. అయితే, మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసుల విచారణలో సంచనల అంశాలు వెలుగు చూశాయి.. పోలీసులు వెల్లడించిన విషయాల్లోకి వెళ్తే.. గత నెల 26న తెనాలి రూరల్ మండలం మల్లెపాడులో పృధ్వీరాజ్ అనే వ్యక్తి దారుణంగా హత్య చేయబడ్డాడు.. అయితే, ఐదేళ్ల క్రితం వెంకటలక్ష్మితో పృధ్వీరాజ్ కు వివాహం జరిగింది.. వెంకటలక్ష్మికి మొదటి భర్త చనిపోవడంతో పృధ్వీరాజ్ తో రెండోపెళ్లి జరిపించారు. ఉపాధి కోసం బెంగుళూరు వెళ్లారు దంపతులు. అయితే, బెంగుళూరులో పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం వెల్లటూరుకు చెందిన కోటేశ్వరరావుతో వెంకటలక్ష్మికి పరిచయం ఏర్పడింది.. అది కాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసింది.. కొన్నిరోజుల తరవాత బెంగుళూరులో ఉండలేక పృధ్వీరాజ్ తెనాలి వచ్చి ఆటోనడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు.. కొన్నాళ్లపాటు- బెంగుళూరులో కోటేశ్వరరావుతోనే ఉ ఒడిపోయింది వెంకటలక్ష్మి. మద్యంతాగి కొడుతుండడంతో తిరిగి భర్త వద్దకు వచ్చింది.. అయితే, తమ బంధానికి అడ్డుగా ఉన్న భర్తను లేపేస్తే.. తమకు అడ్డుఉండదని కోటేశ్వరరావుతో కలిసి ప్లాన్ చేసింది వెంకటలక్ష్మి.. తమ ప్లాన్‌లో భాగంగా కోటేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడుతూ అన్నయ్య అంటూ భర్త పృధ్వీరాజ్‌కు పరిచయం చేసింది వెంకటలక్ష్మి.. అక్రమసంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను హత్య చేయడానికి ప్రణాళికలు వేశారు.. తెనాలి వచ్చి మద్యం తాగుదామంటూ పృధ్వీరాజ్ ను బయటకు తీసుకెళ్లిన కోటేశ్వరరావు.. ఫుల్లుగా మద్యం తాగిన తర్వాత కత్తితో పొడిచి.. రాయితో తలపై కొట్టి హత్య చేశాడు.. మొదట హత్య కేసుగా నమోదు చేసిన పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదు.. ఇదే సమయంలో.. పృధ్వీరాజ్ తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. కోడలిపైనే అనుమానం ఉందని తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. రంగంలోకి దిగిన పోలీసులు.. సెల్ ఫోన్ డేటా ఆధారంగా నిందితులను అరెస్టు చేశారు.. విచారణ జరపగా.. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.. భార్య అసలు హంతకురాలని తేల్చారు.

## మూడేళ్లలో అమరావతి నిర్మాణం

### మోడీ చేతులమీదుగానే ప్రారంభం
### సిఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి,మే2(సాక్ష్యం): మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేసి, తిరిగి ప్రధాని మోడీతోనే ప్రారంభిస్తామని సిఎం చంద్రబాబు చెప్పారు. 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమరావతి నా రాజధాని అని చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర సహకారంతో అమరావతిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని.. మళ్లీ అప్పుడు అమరావతి ప్రారంభోత్సవానికి కూడా మోడీనే రావాలని కోరారు. సకల హంగులతో ప్రపంచం మెచ్చే విధంగా అమరావతిని తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రపంచంలోని అన్ని ప్రధాన నగరాలకు అమరావతిని అనుసంధానిస్తామని చెప్పారు. 5 లక్షల మంది విద్యార్థులు అమరావతిలో చదువుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఆధునిక నగరంగా నిర్మిస్తామని అన్నారు. ఇందుకు కట్టుబడి పనిచేస్తామని అన్నారు. అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు.

## మధుసూధన్ కుటుంబానికి మంచు విష్ణు బాసట

### కటుఉంబ సభ్యులను కలసి ఓదార్పు
### పిల్లల చదువు బాధ్యతలు తీసుకుంటానని వెల్లడి

నెల్లూరు,మే2(సాక్ష్యం): నెల్లూరు జిల్లా కావలిలోని కుమ్మరి వీధికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ రావు, ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ విషాద సంఘటన తర్వాత, మధుసూదన్ కుటుంబానికి అండగా నిలవడానికి సినీ హీరో మంచు విష్ణు ముందుకొచ్చారు. కావలిలోని మధుసూదన్ నివాసానికి చేరుకున్న విష్ణు, కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.మధుసూదన్ సతీమణి కామాక్షి, వారి ఇద్దరు పిల్లలను కలిసిన మంచు విష్ణు, దాడి జరిగిన తీరును గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. మధుసూదన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన విష్ణు, కుటుంబ సభ్యులకు తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ, ఈ విషాదం తనను ఎంతగానో కలిచివేసిందని, మధుసూదన్ పిల్లల బాధ్యతను తాను స్వీకరిస్తానని ప్రకటించారు. మధుసూదన్ ఇక లేరనే నిజాన్ని ఒప్పుకోవడం కష్టంగా ఉన్నా, వారి పిల్లల భవిష్యత్తు కోసం నేను అండగా ఉంటాను. వారిని దత్తత తీసుకొని, వారి విద్యాభ్యాసం మరియు ఇతర అవసరాల కోసం నేను బాధ్యత వహిస్తానని విష్ణు హామీ ఇచ్చారు. మధుసూదన్ గత 12 సంవత్సరాలుగా బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ఆయన తల్లిదండ్రులు తిరుపాలు మరియు పద్మావతి, కావలిలో అరటి పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ దాడి సమాచారం వారి వృద్ధ తల్లిదండ్రులకు తెలియజేయడం కూడా కుటు-ంబ సభ్యులకు పెద్ద సవాలుగా మారింది.

## మరోమారు ప్రత్యేకత చాటుకున్న ఎంపి కలిశెట్టి

### సైకిల్‌పై అమరావతి ప్రాంగణానికి రాక

అమరావతి,మే2(సాక్ష్యం): విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇంద్రకీలాద్రి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం పసుపు రంగు సైకిల్ మీద 'సైకిల్ యాత్రగా' అమరావతి సభా ప్రాంగణానికి బయలుదేరారు. రైతుకు నిదర్శనగా, తెలుగుదేశం పార్టీకి నిదర్శనగా సైకిల్ యాత్ర చేసుకుంటూ ఎంపీ కలిశెట్టి సభా ప్రాంగణానికి బయలుదేరారు. ఒక ఎంపీగా, నగర పౌరుడుగా, రైతుబిడ్డగా, తెలుగుదేశం పార్టీలో ఎంపీగా ఉన్నందుకు గర్విస్తున్నాను అని అన్నారు. రాజధాని అమరావతి ప్రపంచంలోనే కీలకపాత్ర పోషిస్తుందని ఎంపీ కలిశెట్టి చెప్పుకొచ్చారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడుతూ... 'వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా మూడు ముక్కలాట ఆడింది. మన రాజధాని ఏదో చెప్పుకోలేని పరిస్థితికి తీసుకువచ్చాడు వైఎస్ జగన్. మళ్లీ అమరావతికి పునర్ వైభవం వచ్చింది. రాజధానిలో అభివృద్ధి పనులు శరవేగంగా రూపొందుతున్నాయి. అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ప్రధాని మోడీ రావడం శుభపరిణామం. విజయనగరంలో ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ నిర్మాణం, పలు నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయి. ఒక ఎంపీగా, నగర పౌరుడుగా, రైతుబిడ్డగా, తెలుగుదేశం పార్టీలో ఎంపీగా ఉన్నందుకు గర్విస్తున్నాను' అని చెప్పారు.

## క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు

అమరావతి,మే2(సాక్ష్యం): అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన కార్యక్రమంలో టెక్ దిగ్గజాలు ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో దేశంలోనే తొలి -టెక్‌పార్క్‌కు ఏపీ సర్కార్ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026 జనవరి 1న తొలి క్వాంటం వ్యాలీ టెక్‌పార్క్ ప్రారంభంకానుంది. క్వాంటం కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. క్వాంటం పరిశోధన, ఆవిష్కరణలతో పాటు- ఏపీని ప్రపంచ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సర్కార్ ముందు సాగుతోంది. అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది.




# చరిత్రలో లిఖించదగ్గ పునర్నిర్మాణ రోజు

- గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది
- అధికారం చేపట్టాక..అంధకారం నుంచి పట్టాలకెక్కిస్తున్నాం
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా
- రైతుల త్యాగాలు..వారి ఉ ద్యమాలు చారిత్రాత్మకం
- మోడీ డైనమిక్ లీడర్‌షిప్‌తో ఐదోస్థానానికి దేశ ఆర్థిక వ్యవస్థ
- అమరావతి పునర్నిర్మాణ సభలో సిఎం చంద్రబాబు
- భూములిచ్చినరైతలు త్యాగాలు మరువలేనివి
- లాఠీదెబ్బలు..కేసులను ఎదుర్కొని నిలిచారు
- మీరిచ్చింది భూమి కాదు...రాష్ట్రానికి భవిష్యత్
- వారి కష్టనష్టాలను గుర్తు పెట్టుకుని అమరావతి నిర్మాణం
- గుండెల్లో బాధ పెట్టుకుని వచ్చిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు
- అమరావతి పునర్నిర్మాణ సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,మే2(సాక్ష్యం): అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం జరిగిన రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలు రాజధాని పనులు ఆగిపోయాయని, విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని పున:ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ' ఈ రోజు చాలా గొప్ప రోజు. చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు. ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ గారు శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాలు విధ్వంసం జరిగింది. పనులు నిలిచిపోయాయి. మళ్లీ ప్రధాని మోదీ గారే పున:ప్రారంభం చేస్తున్నారంటే.. దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని అన్నారు. ఉగ్రవాదం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. ' ముందుగా మీ అందరికీ ఓ విషయం చెప్పాలి. గతంలో మోదీ గారిని ఎప్పుడు కలిసినా.. చాలా ఆహ్లాదకరంగా ఉ ఒడేవారు. కానీ, మొన్న అమరావతి కార్యక్రమానికి పిలవడానికి వెళ్లాను. ఆ మీటింగ్ చాలా గంభీరంగా సాగింది.



దీనికి కారణం.. ' నా దేశ ప్రజలు ఉ గ్రవాదుల దాడిలో చనిపోయారు' అన్న ఆవేదన మోదీ గారిలో చూశాను. ఈ సందర్భంగా మీ అందరి తరపునా ఆయనకు నేనో విజ్ఞప్తి చేస్తున్నాను. ఉ గ్రవాదాన్ని అణిచివేయడానికి మోదీ, కేంద్రం తీసుకునే నిర్ణయాలకు మేము అండగా ఉంటాం' స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వం గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ' రైట్ -టైం .. రైట్ లీడర్ ఫర్ ది నేషన్.. దట్ ఈజ్.. నరేంద్ర మోదీజీ. చాలా దృఢమైన నాయకుడు.. బ్యాలెన్స్ కలిగిన నాయకుడు. ప్రపంచం నలుమూలలా ఉన్న ప్రజలందరూ మోదీ నాయకత్వాన్ని మెచ్చుకుంటున్నారు. నరేంద్ర మోదీ తన 11 ఏళ్ల పాలనలో ప్రపంచ ఎకానమీలో దేశాన్ని 10 స్థానం నుంచి 5వ స్థానానికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం జపాన్‌ను వెనక్కు నెట్టి 4వ స్థానంలోకి రాబోతోందని అన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం అంటూ ప్రజలను ఉత్తేజితులను చేయగా మోడీ కూడా వంత కలిపారు. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు. ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే.. గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం అని ప్రశంసించారు. గత ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. మోదీపై నమ్మకం, తెదేపా, జనసేన కలిసి పనిచేస్తే రాష్ట్రం మొత్తం తిరగబడింది. 93శాతం హిట్‌రేట్ వచ్చింది. మేం అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరం. ఏం చేయాలో తెలియని పరిస్థితి. నేను నాలుగోసారి సీఎం.. కానీ, ఎటు- చూసినా అగాథమే. అలాంటి సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్రం, వ్యక్తిగతంగా ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారు. ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నాం. వెంటిలేటర్ నుంచి బయటకు వచ్చాం.. ఇంకా కొన్నిరోజుల పాటు- సహకారం వస్తే ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని రూపకల్పన చేస్తామని హామీ ఇస్తున్నా అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఎపిని అగ్రగామిగా నిలుపుతామని అన్నారు. అమరావతి కోసం రైతులు వీరోచితంగా పోరాడారు. మీ పోరాటం వల్లే అమరావతి పునః ప్రారంభమైంది. ఇది మీ అందరి విజయం. బాధలు, అవమానాలు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైళ్లకు వెళ్లారు. అయినా వెనకడుగు వేయలేదు.. హ్యాట్సాఫ్. ఇలాంటి ఉ ద్యమాన్ని నా చరిత్రలో ఎన్నడూ చూడలేదు. మళ్లీ చూస్తానని కూడా నమ్మకంలేదు. అలాంటి ఉద్యమం చేసిన ఉద్యమకారు లందరికీ సెల్యూట్ చేస్తున్నా. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది. పది నెలల్లో సవాళ్లను అధిగమించి కేంద్రం సహకారం, మోదీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాన్ని పట్టాలెక్కించాం. ఐదు కోట్ల మంది ప్రజలు నా రాజధాని అమరావతి అని చెప్పుకొనేలా నిర్మిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు. రాజధాని నిర్మాణానికి 34000 ఎకరాలు ఇచ్చిన 29 వేల పైచిలుకు రైతులుకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ నమస్కారాలు తెలిపారు. అమరావతి రైతులు ఐదు సంవత్సరాలుగా నలిగిపోయారని.. రోడ్ల మీదకు వచ్చి, ముల్లకంచెలపై కూర్చొని, పోలీసులు లాఠీ దెబ్బలు తిని, కేసులు పెట్టించుకున్నారని గుర్తు చేశారు. 2000 రైతుల ప్రాణాలు కోల్పోయాయని చెప్పారు. రైతులు నలిగి




బాధపడి, తమ కన్నీళ్లు తుడిచేవారు ఉ న్నారా? అని చాలామంది మహిళలు రైతులు ఆ రోజుల్లో తను అడిగిన సన్నివేశాన్ని గుర్తు చేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలుస్తుందా? అని రైతులు అడిగినట్లు తెలిపారు. మోడీకి ఏదీ ఉండదని.. అమరావతి శాశ్వత రాజధాని అని మోడీ నమ్మారని ఆరోజు చెప్పినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మరోసారి మోడీ చేతుల మీదుగా రాజధాని నిర్మాణం పున ప్రారంభం జరుగుతుందన్నారు. 5 కోట్ల మంది ప్రజలకు సంబంధించి ఈ రాజధాని ఒక హబ్ లాంటిదని, ఓ ఇల్లు లాంటిదన్నారు. రైతులు పడ్డ బాధలను గుర్తు చేసిన డిప్యూటీ- సీఎం వపన్ కళ్యాణ్ నాటి రోజులను గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు నా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. గత ఐదేళ్లలో మీరు పడ్డ బాధలు, మీరు తిన్న లాఠీ దెబ్బలు, మీరు అనుభవించిన అవస్థలు అన్ని మా మనసులో ఉన్నాయి. దివ్యాంగులను కూడా లాఠీతో కొట్టడం, నా గుండెల్లో ఇప్పటి వరకు ఇలాగే ఉంది. ఆ బాధను నేను మర్చిపోలేను. దీనికి సజీవ సాక్షి నేడు ఈ అమరావతి రాజధాని పునః ప్రారంభం. ఆరోజు మహిళలు విద్యార్థులు చేసిన పోరాటాల త్యాగానికి జవాబుదారీ తరంగా ఉంటాం. అమరావతి మహిళా రైతుల పాత్ర ప్రత్యేకమైనద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. అమరావతి రైతులు గత ఐదేళ్ల పోరాడారని.. అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని మాటిచ్చాం.. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచి పెట్టేసింది.. అమరావతి రైతులు ధర్మ యుద్ధంలో గెలిచారు.. అమరావతి ప్రపంచస్థాయి రాజధానికి మారుతుంది.. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధాని మోడీ అమరావతి పునఃనిర్మాణ సభకు వచ్చారు.. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలో ఉ ఒడటంతో వేగంగా అభివృద్ధి జరుగుతుంది.. మ్యాచింగ్ గ్రాంట్లు- కూడా ఇవ్వని కారణంగా గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడింది.. 20 ఏళ్ల ముందే భవిష్యత్‌ను ఊహించి ప్రణాళికతో ముందుకు వెళ్ల గల నేత చంద్రబాబు. అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీకి రాష్ట్ర ప్రజల తరపున నమస్కారాలు తెలియచేశారు. ప్రస్తుతం దేశంలో కీలక పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఎంతో బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రధాని అమరావతికి రావడం చాలా సంతోషకరమని పవన్ అన్నారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడితో నిబ్బరంగా ఉన్న ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ బలాన్ని ప్రసాదించాలని పవన్ కళ్యాణ్ ప్రార్థించారు. దేశంలో ఉ గ్రదాడి అనంతరం క్లిష్ట పరిస్థితుల్లో కూడా.. ప్రధాని మోదీ మన కోసం అమరావతికి వచ్చారని పవన్ గుర్తు చేశారు. ఏపీపై మోదీ నిబద్ధతకు ఇదే నిదర్శనమని పవన్ స్పష్టం చేశారు.అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలు ధర్మ యుద్ధంలో విజయం సాధించారని పవన్ చెప్పారు. అమరావతి పనులు పు:న ప్రారంభమవుతున్న శుభసందర్భంలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు పవన్ ధన్యవాదాలు తెలియచేశారు.అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఆవిర్భవిస్తుందని పవన్ ఆకాంక్షించారు. రాజధాని రైతులు భూములు మాత్రమే ఇవ్వలేదు.. రాష్ట్రానికి ఒక భవిష్యత్ ఇచ్చారని పవన్ కళ్యాణ్ కొనియాడారు. రాళ్లు, రప్పల్లో మహానగరాన్ని చూసిన వ్యక్తి చంద్రబాబు అని పవన్ చెప్పారు. సైబరాబాద్‌ను చంద్రబాబు ఎలా సృష్టించారో.. అమరావతిని కూడా అలాగే అభివృద్ధి చేస్తారని పవన్ ధీమా వ్యక్తం చేశారు.

# మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

- వంద పాకిస్తాన్‌లు వచ్చినా ఏమీ చేయలేవు
- అమరావతి సభలో లోకేశ్ ఉద్వేగపూరిత ప్రసంగం
- అమరావతి వేదికపై ఆసక్తికర సన్నివేశం
- పవన్‌కు చాక్లెట్ ఇచ్చి ఆశ్చర్య పరచిన మోడి

అమరావతి,మే2(సాక్ష్యం): ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదలైంది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... పహల్గాం దాడిలో అమరులైన టూరిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదిక మీద నుంచి పాకిస్థానీయులను గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలకి దేశం మొత్తం అండగా నిలుస్తుంది. పాకిస్థాన్ గీత దాటింది. అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు.. 100 పాకిస్తాన్ లో వచ్చినా.. భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. 100 పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే.. ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైలే నమో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. సింహం ముందు ఆటలాడకూడదు. ఆడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. మన ప్రధాని మోడీ కొట్టే దెబ్బకి ప్రపంచ మ్యాప్ లోనే పాకిస్థాన్ కనుమరుగైపోతుంది. ఈరోజు పాకిస్థాన్ ఆర్మీలో పని చేసే వాళ్ళు కొంత మంది రాజీనామా చేశారు.



కొంతమంది సెలవు పెట్టి పోయారు. అది మన మోడీ పవర్ అంటే.. మన ప్రధాని దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని మంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం. భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం. ఏపీ ప్రాజెక్టలకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు. 2014లో రాజధాని కూడా లేకుండానే విడిపోయాం. చంద్రబాబు ఆత్మస్థయిర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారు. చంద్రబాబుపై కోపంతో కొందరు రాజధానిని పక్కనబెట్టారు. అమరావతికి అండగా ఆంధ్రా ప్రజలంతా నిలబడ్డారని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా అమరావతి రైతులు తగ్గేదే లే అన్నారు. గత ప్రభుత్వం దొంగకేసులు పెట్టి ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాలను మాత్రం ఆపలేకపోయింది. ఆపేదానికి.. పీకేదానికి అమరావతి ఎవరి ఇంట్లోనో పెంచుకున్న మొక్క కాదు.. జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి అన్ స్టాపబుల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల పున: ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కి మన: పూర్వకంగా స్వాగతం పలుకుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఎపిలో ప్రతి పౌరుడికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుందని, సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదక శక్తిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పున: ప్రారంభించేందుకు రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు- డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని పునర్నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## బెట్టింగ్ యాప్‌ల మోజులో పడి ఆత్మహత్య

### అప్పులు తీర్చే స్తోమత లేక బలవన్మరణం

విశాఖపట్టణం,మే2(సాక్ష్యం): బెట్టింగ్ యాప్‌లు ప్రాణాలు తీస్తూనే ఉన్నాయి.. బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పెట్టి సంపాదిస్తామన్న ఆశతో వాటి మోజులో పడి.. ఉన్న డబ్బునంతా పోగొట్టు-కోవడమే కాదు.. అప్పులు చేసి మరి బెట్టింగ్‌లు పెట్టి.. చివరకు లక్షల్లో అప్పులు కావడం.. తీర్చే స్తోమత కూడా లేకుపోవడంతో.. ప్రాణాలు తీసుకుంటున్నారు ఎంతో మంది యువకులు.. తాజాగా, బెట్టింగ్ యాప్ లకు విశాఖపట్నంలో మరో యువకుడు బలి అయ్యాడు..ద్వారక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. స్థానికంగా లాడ్జిలో పనిచేస్తున్న పవన్ అనే యువకుడు.. బెట్టింగ్ కి బానిసగా మారిపోయాడు.. బెట్టింగ్‌తో డబ్బులు సంపాదించవచ్చు అనే ఆశతో.. ఉన్న డబ్బులు పెట్టడమే కాదు.. తన దగ్గర సొమ్ము అంతా అయిపోయిన తర్వాత.. అనేక చోట్ల అప్పులు చేసి మరీ బెట్టింగ్ వేశాడు.. అప్పులు ఇచ్చినవారి నుంచి ఒత్తిళ్లు ఓవైపు.. బెట్టింగ్‌లో డబ్బులు అన్నీ పోవడం మరోవైపు.. తీవ్రమనస్తాపానికి గురైన పవన్.. చివరకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు.. కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు.. అయితే, బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టు-కుని అప్పులు పాలైన యువకుడు.. మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్టు-గా పోలీసులు చెబుతున్నారు.. బెట్టింగ్ యాప్స్ జోలికి పోవద్దు.. మీ జీవితాన్ని, కుటు-ంబాన్ని నాశనం చేసుకోవద్దు.. ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని పోలీసులు సూచిస్తున్నారు.

## ప్రధానికి స్వాగతం పలకడం అదృష్టం:నాగబాబు

అమరావతి,మే2(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖించేందుకు, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు రాష్ట్రానికి విచ్చేసిన గౌరవ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి స్వాగతం పలకడం నా జీవితంలో ఒక గొప్ప అనుభూతి అని ఎమ్మెల్సీ, జనసేన నేత నాగబాబు అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రజల తరపున మరొక్కమారు కృతజ్ఞతాపూర్వక స్వాగతం పలకడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. దేశం శ్రేయస్సు కోసం తన వయసును కూడా లెక్క చేయకుండా ఆయన పని చేస్తోన్న తీరు మనందరికీ స్ఫూర్తిదాయకం. అన్నారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడికి గురవుతున్నప్పటికీ ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పని చేస్తోన్న ప్రధాని నరేంద్ర మోదీకి ఎల్లవేళలా సంపూర్ణ ఆరోగ్యం, ఆయుష్షు లభించాలని ఆశిస్తున్నట్లు నాగబాబు వెల్లడించారు.

## ఐవిఓ ఆధ్వర్యంలో కంట్రోల్ రూం ప్రారంభం

**కోదాడ మే 2 (సాక్ష్యం)** కోదాడ పట్టణంలో ఏర్పాటు



చేసిన జాతీయ జెండా వద్ద కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఐ వి ఓ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుండా మధుసూదన్ రావు, పుర మాజీ చైర్పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం 100 అడుగుల జాతీయ జెండా వద్ద కంట్రోల్ రూమ్ ప్రారంభించి వారు మాట్లాడారు. కంట్రోల్ రూమ్ ద్వారా కోదాడ పట్టణంలోని పలు చౌరస్తాలో జాతీయగీతాన్ని ఆలపించేందుకు ఈ కంట్రోల్ రూమ్ ఉపయోగపడుతుందని, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జిల్లాలో ఇదే మొదటిది అని వారు తెలిపారు. కంట్రోల్ రూమ్ ద్వారా కోదాడ ప్రజల్లో దేశభక్తి పెంపొందించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ అడ్వైజర్ కమిటీ అధ్యక్షుడు రమేష్ బాబు, యూత్ వింగ్ అధ్యక్షుడు సత్తిబాబు, వెటరన్స్ జనరల్ సెక్రెటరీ వై ఉపేందర్, డిస్టిక్ ట్రెజరర్ కె. వెంకన్న, కోఆర్డినేటర్ జే. వెంకన్న పాట్రన్ గుండపునేని నాగేశ్వరావు, జిగిని ప్రసాద్, నవీన్, రహీం, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ వల్లనే పౌరసరఫరాల శాఖకు అంతర్జాతీయ గుర్తింపు



**కోదాడ మే 2 (సాక్ష్యం)** తెలంగాణ పౌర సరఫరాల శాఖకు అంతర్జాతీయ గుర్తింపు పొందిన సందర్బంగా తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మాత్యులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ లో కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు రమేష్ సన్మానించారు. తెలంగాణ పౌరసరఫరాల శాఖ అందిస్తున్న మెరుగైన సేవలు, సన్న బియ్యం పంపిణీకి అంతర్జాతీయ గుర్తింపు లభించిందన్నారు. పాస్టర్ ఇస్మాయిల్, మంద ఏసు పాదం, తగరం సంజోష్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## షాది ఖానా పునరుద్ధరణ కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి



**చౌటుప్పల్ మే 2 (సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని షాదీ ఖానా పునరుద్ధరణ కోసం 20వ వార్డు మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్ ఆధ్వర్యంలో షాదీ ఖానా చైర్మన్ ఎండి కరీం శుక్రవారం హైదరాబాదు లోని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సత్వరమే షాదీఖానా పునరుద్ధరణ కోసం చర్యలు చేపడతారని హామీ ఇవ్వడంతో, మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కిష్టయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ !

– చింతల వెంకట్ రామ్ రెడ్డి!



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పోతుల బొగుడ గ్రామంలో గొల్ల కిష్టయ్య మరణించిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఆపద్బాంధవుడు శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాం రెడ్డి గ్రామస్తుల చేతుల మీదుగా వారి కుటుంబానికి అక్షరాల 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో పోతుల బొగుడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ప్రవీణ్, చాపల బిక్షపతి,కుమ్మరి నర్సింలు, రాజు గౌడ్,సిరి గౌడ్, సుధాకర్ గౌడ్,మంద శీను,మంద బిక్షపతి, రామా గౌడ్, పందుల సత్యనారాయణ, అల్లే సంజీవ ,మంద అశోక్, గొల్ల లక్ష్మణ్, మంద బాల్ రాజు , మంద సంజీవ,మంద నవీన్, మంద వేణు, మంద నవీన్ గ్రామ పెద్దలు యువకులు తదితులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభం నుంచి కిందపడిన బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** జనగామ నియోజకవర్గం అడవికేశవపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భాదవత్ మోహన్ విద్యుత్ స్తంభం మీద పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. గాయాలైన వెంటనే అతన్ని ఘటకేసర్‌లోని నీలిమ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం నేరుగా ఆసుపత్రికి చేరుకుని మోహన్‌ను పరామర్శించారు. వైద్యుల నుంచి మోహన్ ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోహన్ పూర్తిగా కోలుకునే వరకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాలలో మండలంలో టాప్పర్స్‌గా నిలిచినా విద్యార్థినీలను మహిళా శక్తి అవార్డుతో సత్కారించిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలషాపురం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతు, 547 మార్కులతో ఎస్. కిరణ్మయి మొదటి స్థానం లో, 529 మార్కులతో ఏ. మానస రెండవ స్థానం లో నిలవగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్ వారిని యూత్ కాంగ్రెస్ ప్రతిష్టాత్మక శక్తీ అవార్డుతో సత్కరించి, వారు భవిషత్తులో ఉన్నత చదువులు చదివి, తోటి విద్యార్థులకు స్ఫూర్తి గా నిలుస్తూ, ఉన్నత సమాజ నిర్మాణం కొరకు పాటుపడాలి అని సూచించారు. ఈ కార్యక్రమం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చిటకోయిల హరిష్ అధ్యక్షతన జరగగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిటకోరు సంపత్, గ్రామ అధ్యక్షులు కుమార్, మాజీ సర్పంచ్ శ్రీధర్, మాజీ ఎంపీటీసీ కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, గ్రామ సీనియర్ నాయకులు, గడ్డం.అంజయ్య, దేవరాయ.రాంచంద్రయ్య, రంగు.సంతోష్ కుమార్, యూత్ అధ్యక్షులు బక్క రాజు, నితిన్, తరుణ్, వివేక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ పండుగ ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం జీడికల్ గ్రామంలో శుక్రవారం రోజున యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి మరియు శ్రీ రేణుకా ఎల్లమ్మ పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, కుల పెద్దలు, కొండబోయిన రాజు,కొండబోయిన సంపత్, కిరణ్, నాగరాజ్, కుమార్ యాదవ్, బస్వగాని అనిల్, పృథ్వీరాజ్, చిటకోరు సంపత్, ప్రకాష్ యాదవ్, అరవింద్ గౌడ్, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు .

## సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ డిసిసి అధ్యక్షులు మరియు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ గారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య అధ్యక్షన, గౌరవ రాహుల్ గాంధీ ఆలోచన విధానానికి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిగా కుల గణన చేపట్టిన దృశ్య ఇట్టి కుల గణనను కేంద్ర ప్రభుత్వం భారతదేశ అంతట కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నందున, రాహుల్ గాంధీ గారి కృషి వలన కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి కుల గణన చేపడుతున్నందున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ శుక్రవారం రోజున చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల కేంద్రంలోని వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పోరాట ఫలమే నేడు కుల గణనపై కేంద్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం

– బచ్చన్నపేట మండలం సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్ హర్షం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా శుక్రవారం రోజున మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయం పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దార్శనికత నెరవేరబోతుందని అభిప్రాయపడ్డారు.. రాహుల్ గాంధీ గారు పార్లమెంట్ లో ప్రదాన ప్రతిపక్ష నేతగా బలంగా ఉన్నాడు కాబట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయగలిగారని పేర్కొన్నారు.. దేశంలో కుల గణన ప్రక్రియను ప్రారంభించిన తోలి రాష్ట్రం తెలంగాణ అని, రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టింది అని గుర్తు చేశారు.. సాధారణ జన గణనతో పాటు కుల వారిగా గణాంకాలను సేకరించాలనే నిర్ణయం హర్షించదగిన విషయమని అన్నారు.

## మద్దూర్లో భారతదేశ ప్రధానినరేంద్ర మోడీకి క్షీరాభిషేకం

**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున జనగామ నియోజకవర్గంలోని మద్దూరు మండల మండల కేంద్రంలో కుల గణన ఉభయ సభలలో ప్రియతమ నేత భారతదేశ ప్రధాని గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోడీ గారు ఆమోదం పొందింది కాబట్టి నరేంద్ర మోడీ గారికి క్షీరాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో బోడపట్ల విజయకుమార్ రవీందర్ రెడ్డి రామకృష్ణ కూరేళ్ల కిరణ్ నారదాసు సాయి బూరుగు యాదగిరి ఏలూరి సాగర్. పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కాశ్మీర్‌లో విస్తృత గాలింపు చర్యలు

ముస్తాక్ ఇంట్లో విరివిగా సోదాలు

**శ్రీనగర్,మే2 సాక్ష్యం న్యూస్ :** పహల్గాం దాడి తర్వాత కశ్మీర్‌లో భద్రతా దళాలు గాంపు చర్యలను వేగవంతం చేశాయి. ఇప్పటికే తప్పించుకున్న నలుగురు ముష్కరుల కోసం గాంపు చేపట్టిన బలగాలు, వారి మూలాలను ఆరా తీస్తున్నాయి. తాజాగా ఐసీ 814 విమానాన్ని హైజాక్ చేసిన అల్ ఉమర్ ముజాహిద్దీన్ చీఫ్ ముష్తాక్ అహ్మద్ జర్గర్‌ను ఉగ్రవాదులు విడిపించిన నేపథ్యంలో అతని ఇంట్లోను భద్రతా దళాలు సోదాలు చేశాయి. ప్రస్తుతం అతడు పాకిస్థాన్‌లో ఉంటున్నాడు. కీలక ఆధారాల కోసం సోదాలు చేపట్టారు. గత వారం 60 ఇళ్లపై ఎన్ఐఏ బృందాలు దాడులు నిర్వహించాయి. ఈసందర్భంగా మొత్తం ఇప్పటివరకు 1900 మంది ప్రశ్నించాయి. పహల్గాం దాడికి సంబంధించి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసేందుకు ఎన్ఐఏ అత్యాధునిక విధానాలు వినియోగిస్తోం. శాటిలైట్ ఇమేజ్‌లు, డ్రోన్ దృశ్యాలు, బాధితులు, గుర్రపు స్వారీ ఆపరేటర్ల నుంచి సమాచారం సేకరిస్తోం. దీంతోపాటు– దాడి జరిగిన ప్రదేశాన్ని హైరిజల్యూషన్ 3డీ మోడల్‌ను కూడా తయారుచేస్తున్నట్లు– తెలుస్తోం. ఈ మోడల్ దర్యాప్తును కోర్టులో విచారణకు ఉపయోగించనుం. ఘటనా స్థలం నుంచి ఇప్పటివరకు 40 ఖాళీ తూటాలను దర్యాప్తు బృందాలు స్వాధీనం చేసుకొన్నాయి. అంతేకాదు.. మొబైల్ టవర్స్ నుంచి పాత డేటాను మొత్తం దర్యాప్తు బృందాలు వెలికితీస్తున్నాయి. బైసరన్ లోయలో పర్యాటకులను హత్య చేయాలన్న పథకాన్ని ప్రాథమికంగా లష్కరే తోయిబా రూపొందించిందని జాతీయ దర్యాప్తు సంస్థ ప్రాథమికంగా నిర్ధరణకు వచ్చిం. దీనికి ఐఎస్ఐ ఆపరేటివ్‌లు సాయం చేయగా.. దీనికి పాక్‌లోని లష్కరే ప్రధాన కార్యాలయంలో తుదిరూపు వచ్చిం. ఈ మొత్తం దాడికి లష్కరే ఉగ్రవాది హాషీమ్ ముసా, అలీభాయ్‌లు కేంద్రంగా నిలిచినట్లు అంచనా వేసిం. వీరిద్దరూ పాక్ జాతీయులే. ఈ ఉగ్రవాదులకు 2024లో జరిగిన గగనగర్ ఉగ్రదాడితో సంబంధం ఉందని దర్యాప్తు బృందాలు బలంగా విశ్వసిస్తున్నాయి. అయితే వీరు చీనాబ్ లోయ వైపు నుంచి వచ్చి ఉండనందున, అటువైపు వెళ్లి ఉండకపోవచ్చని భావిస్తున్నాయి. ఇకపోతే ?వరుసగా 8వ రోజు కూడా పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిం. అంతర్జాతీయ సరిహద్దుల వెంట కాల్పులు జరిపిం. వీటిని భారత్ బలంగా తిప్పికొట్టిం. దీంతోపాటు సరిహద్దుల వెంట ఉన్న బంకర్లను శుభ్రం చేసి.. స్థానికులు ఆశ్రయం పొందేందుకు వీలుగా సిద్ధం చేస్తున్నారు.

## తారెత్తిస్తున్న ఎండలు

బయటకు రావడానికే జంకు

**నిజామాబాద్,మే2 సాక్ష్యం న్యూస్ :** జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొం. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామం తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొంచుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్న. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. రోజంతా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో సాయంత్రం 6 గంటల వరకు వేడి గాలులు వీస్తున్నాయి. సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ముఖ్యంగా వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుండడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్నాయి. అనునిత్యం రద్దీగా ఉండే టవర్‌సర్కిల్‌తో పాటు, ఇతర ప్రాంతాలు వెలవెలబోతున్నాయి.

# ప్రతిభకు పట్టాభిషేకం ..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మే 02,( సాక్ష్యం న్యూస్) ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగంలో లింగంపల్లి వర్షిత్ 433/470 మార్కులు సాధించిన సందర్భంగా వర్షిత్ ను పినపాక ప్రభుత్వ




జూనియర్ కళాశాలలో కళాశాల ప్రధానోపాధ్యాయులు ఎం సత్యనారాయణ ఘనంగా సన్మానించారు.శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో సైతం విద్యార్థులు కార్పొరేటు కు ధీటుగా మార్కులు సాధించడం జరిగిందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వపరంగా అనేక సదుపాయాలు కల్పిస్తూ, పోటీ పరీక్షలకు కూడా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నాం అన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. తెలుగు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతుందని తెలిపారు. ఉచిత హాస్టల్ సౌకర్యం సైతం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కె.సుదర్శన్, జె.శ్రీదేవి, యం రమేష్ బాబు, బి.స్వప్న, వై ప్రణీత, కె.నాగరాజు కు పేరెంట్స్ ఎల్. దయానంద్, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భక్తులు వారి స్థాయికి తగినట్లుగా విరాళాలు అందించండి!

**గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్ద గోని శివకుమార్ గౌడ్ !!**

సాక్ష్యం న్యూస్, శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా శ్రీ గురు పీఠం చాటబల్ ట్రస్ట్ నిర్మిస్తున్న శ్రీ దత్తాత్రేయ పంచాయతనం పంచవటి సహిత శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహాయాన్ని అందించాలని ఈ క్రింది వివరాలు తెలియజేస్తున్నాం. దత్తాత్రేయ అవతారానికి ముగింపు లేదు భగవంతుని 21 అవతారాల్లో ఆరవ అవతారము దత్తాత్రేయ మహాస్వామి కృతయుగ ప్రారంభంలోనిది. ఎల్లప్పుడూ యోగుల రూపంలో దత్తాత్రేయ స్వామి అవతరిస్తూ ఈ ప్రాపంచిక విషయాలతో మాటిమాటికి మలినమవుతున్న మానవులందరినీ ప్రక్షాలన చేసి పునీతులను చేయడం సద్గతి ప్రాప్తించేలా ఆశీర్వదించడం శ్రీ దత్తాత్రేయ మహాస్వామి లక్ష్యం. మేము ఎంతో భక్తితో శాస్త్రోక్తంగా నిస్వార్థంగా సర్వజనుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నిర్మించిన ఈ దేవాలయాలకు ప్రతి ఒక్కరి సహాయం చాలా అవసరం. దేవాలయంలో ప్రాణప్రతిష్ట చేయబడే విగ్రహము మూర్తుల వివరాలు దేవాలయ నిర్మాణ ఖర్చుల వివరాలు ఈ కింద పొందుపరుస్తున్నాము. భక్తులు గమనించి వారి స్థాయికి తగినట్లుగా విరాళాలు అందించగలరని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ గా మీ అందరికీ విన్నవిస్తున్నాను అని అన్నారు. ఉచిత విరాలాలు ఇచ్చిన దాతలు వివరాలు చిరస్తాయిగా దేవాలయ ప్రాంగణంలో శిలాఫలకంపై ముద్రించబడును అని తెలియ చేశారు.



1. శ్రీ దత్తాత్రేయమ్మ స్వామి దర్బారు
2.శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ మూర్తి
3. శ్రీ శ్రీపాద వల్లభుల విగ్రహ మూర్తి, నృసింహ సరస్వతి విగ్రహ మూర్తి, శ్రీ మాణిక్య ప్రభు విగ్రహ మూర్తి, శ్రీ అక్కలకోట స్వామి సమర్థ విగ్రహ మూర్తి ఒక్కొక్కటి 205000 (రెండు లక్షల 50 వేలు)
4. శ్రీ విఘ్నేశ్వరుడు ఒక లక్ష యాభై వేలు
5. పాదుకలు దత్తాత్రేయ స్వామి దేవాలయంలో మరియు శ్రీ శిరిడి సాయి దేవాలయంలో 3000
6. శ్రీ షిరిడి సాయి దేవాలయంలో నంది 5000
7. తాబేలు 2000
8. ధ్వజ స్తంభాలు రెండు లక్షల
9. శ్రీ దత్తాత్రేయ మహ స్వామి గోపురంపై అధిష్టించే ఐదు కలశాలు
10. ప్రాణ ప్రతిష్ట చేసే 16 యంత్రాల ఖరీదు ఒక్కటి నాలుగు వేలు
11. శ్రీ దత్తాత్రేయ మహాస్వామి సభామంటపము
12. గర్భాలయము
13. ప్రదక్షిణ మంటపము
14. దేవాలయ పైకప్పు ప్రకారం అలంకరణ
15. దేవాలయ ప్రకార దశావతామూర్తుల రూపకల్పన 16. శ్రీ షిరిడి సాయిబాబా సభామంటపము
12. గర్భాలయము
13. ప్రదక్షిణ మంటపము
14. దేవాలయ పైకప్పు ప్రకారం అలంకరణ
15. దేవాలయ ప్రకార సాయిబాబా అవతార మూర్తుల రూపకల్పన
16. రెండు దేవాలయాల గోపురాలు ఒక్కొక్కటి
17. షిరిడి సాయి దేవాలయంలో అలంకరించే బాబా లీలల ఫోటోలు 20 ఒక్కొక్క పోటో ఖరీదు 11 వేలు
18. ప్రహరి గోడ
19. సోలార్ ఫేన్సింగ్
20. ముఖ ద్వారము
21. ప్రహరీ గోడ పై దత్తాత్రేయ మహాస్వామి లీలల చిత్రీకరణ
22. ప్రహరీ గోడ పై శ్రీ షిరిడి సాయిబాబా లీల చిత్రీకరణ
23. యజ్ఞశాల

విగ్రహామూర్తులు అన్నీ వియత్నాం మార్బుల్ తో జైపూర్ లో తయారు చేయబడినవి ఖరీదైన విగ్రహాలు.

24. జూన్ 3 మరియు 4వ తారీఖు రోజున అన్న ప్రసాద వితరణ ఖర్చు
25. 20 మంది వేద పండితుల ఖర్చు
26. బ్రాహ్మణుల మూడు రోజుల భోజనం ఖర్చు
27. టెంట్ హౌస్ అలంకరణ
28. పూల అలంకరణ
29. శ్రీ దత్తాత్రే నమః స్వామి శ్రీ శిరిడి సాయిబాబా మరియు గురుదేవుల ఫోటో కటౌట్లు తూప్రాన్ నుండి నర్సాపూర్ వరకు రెండు లక్షలు.

భక్తులు తమకు తోచిన విధంగా తమ తమ స్తోమతను అనుసరించి పైన తెలిపిన వాటిలో ఏదైన అంశమును భగవంతునికి సమర్పించి సహకరించవలసిందిగా కోరుచున్నాము.
వివరములకు సంప్రదించవలసిన మొబైల్ నంబర్లు
9849039272
9100939272.. ఫోన్ నంబర్లను సంప్రదించగలరని గురి పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్ద గోని శివకుమార్ గౌడ్ అన్నారు.

# సింగరేణి ఉద్యోగాల గనిగా మారాలి

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , మే 02,(సాక్ష్యం న్యూస్): 13 దశాబ్దాల చరిత్ర ఉన్న సింగరేణి కాలరీస్ ఇక ముందు కూడా అభివృద్ధి



పథంలో ముందుకు పోతూ కేవలం బొగ్గు గని గానే కాక వేల మందికి ఉపాధి చూపే ఉద్యోగాల గనిగా రూపుదిద్దుకోవాలని ఆ దిశగా కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు కోరారు. శుక్రవారం సింగరేణి కారుణ్య నియామకాల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచడం వల్ల లబ్ధి పొందిన వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమంలో ఆయనముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముందు తరాల వారు ఆరోగ్యంగా, ఆర్థికంగా బలమైన సింగరేణి సంస్థను మనకు అందించారని, మనం కూడా మన వారసులకు ఉజ్వల సింగరేణిని అందించకపోతే భావి తరాలకు తీరని నష్టం చేసిన వాళ్లం అవుతామని హెచ్చరించారు. సింగరేణి అభివృద్ధిలో కింది ఉద్యోగి నుంచి సీఎండీ వరకు అందరికీ సమాన బాధ్యత ఉంటుందని, సంస్థ ప్రయోజనాల దృష్ట్యా కఠినమైన నిబంధనలు అమలు చేస్తూ ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. ఉద్యోగులకు కష్టంగా ఉంటుందని ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల రాబోయే రోజుల్లో ఇబ్బందుల పాలవుతామని అన్నారు. కారుణ్య ఉద్యోగాలలో గరిష్ట వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచాలని కార్మికులు, కార్మిక సంఘాలు కోరిన ఎదుట దీనిపై తక్షణమే మానవతా దృక్పథంతో స్పందించి అంగీకరించామని, దీనివల్ల 35 సంవత్సరాల వయో పరిమితి దాటిన అనేక వందల మందికి ఉద్యోగాలు లభించే అదృష్టం దక్కిందన్నారు. నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. సింగరేణి సంస్థ నేడు పోటీ మార్కెట్లో ఇతరులతో పోటీపడి నిలవాల్సిన పరిస్థితి ఉందని, కనుక సింగరేణి కార్మికులు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుంటూ పూర్తి పనిగంటలు పనిచేస్తూ కంపెనీని కాపాడుకోవాలని భవిష్యత్తు తరాలకు దీనిని ఒక వారసత్వంగా అందించాలన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి, ఇతర రాష్ట్రాల్లోకి కూడా విస్తరిస్తున్నామని, ఈ ప్రణాళికలు విజయవంతం కావాలంటే ప్రతీ ఒక్కరూ శ్రమ శక్తిని చాటాలన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన సింగరేణి వారసులు తేలికపాటి ఉద్యోగం కోసం విఫల ప్రయత్నాలు చేయకుండా, ఇచ్చిన పనిని సమర్థంగా నిర్వహిస్తూ కంపెనీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అదే సమయంలో తమ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో రూ.9 వేల కోట్లతో చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినం జూన్ 2వ తేదీన పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇది లక్షల మందికి ఉపాధి లభించే బృహత్ పథకంగా అమలు చేయనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా సడలించిన వయోపరిమితి ద్వారా కారుణ్య నియామకం పొందిన 21 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా వయోపరిమితి సడలింపుకు అంగీకరించి, అనేక కుటుంబాల్లో వెలుగు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ రాజ్





కుమార్ మాట్లాడుతూ వయో పరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచడం ఒక సంచలనాత్మక నిర్ణయం అని, దీనిపై తాము రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఉద్యోగంలో చేరిన యువత కష్టపడి పనిచేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని, గైర్హాజరీలకు పాల్పడవద్దని సూచించారు. అనంతరం ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ , రాష్ట్ర కనీస వేతనాల సలహా సంఘం ఛైర్మన్ శ్రీ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి సహకరిస్తుందని, కాంట్రాక్టు కార్మికులకు కూడా రూ.5000 లు బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. దేశంలో ఏ బొగ్గు సంస్థల్లో లేని విధంగా సింగరేణిలో వయో పరిమితిని 40 ఏళ్ల కు పెంచడం కూడా ఇక్కడ నే సాధ్యమైందన్నారు. గతంలో ఏ రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కృషి చేయనివిధంగా శ్రీ భట్టి విక్రమార్క మల్లు సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు.రానున్న రోజుల్లో మరో ఆరు గనులు,20వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్ పి అండ్ పి, పర్సనల్ కె.వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్ , జీఎంపర్సనల్ ఐఆర్, పీఎం కవిత నాయుడు , తదితరులు,పాల్గొన్నారు.

# రాజు యువ వికాసం పథకం దరఖాస్తులను పకడ్బందీగా రూపొందించాలి: రాహుల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మే 02,(సాక్ష్యం న్యూస్ ), రాజీవ్ యువ వికాసం పథకం కొరకు






నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారి జాబితా పకడ్బందీగా రూపొందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం బూర్గంపహాడు మండలం వేపలగడ్డ, నకిరేపేట గ్రామాలలోని గ్రామ పంచాయతీలలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన నిరుద్యోగుల దరఖాస్తులను కూడా చాలా క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే అర్హులైన వారికి తప్పనిసరిగా రుణాలు అందే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, బ్యాంకు మేనేజర్లు కమిటీ సభ్యులు ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారి జాబితా రూపొందించాలన్నారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగాలని అనంతరం జిల్లా స్థాయి కమిటీకి జాబితలు అందించాలని ఆదేశించారు. బ్యాంకర్ల సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పుస్తకం, సదరం సర్టిఫికెట్,ఇతర దృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. జనాభా ప్రాతిపదిక కలిగిన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, ఒకే గ్రామంలో ఒక యూనిట్కు ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, వ్యవసాయ సంబంధిత యూనిట్ల స్థాపనకు ప్రజలకు అవగాహన కల్పించాలని, చేపల పెంపకం యూనిట్లను ఈ పథకం ద్వారా స్థాపించడం ద్వారా వారి ఆర్థిక పురోగతి ఉంటుందన్నారు. అదేవిధంగా పాడి పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమాల్ రెడ్డి, ఎస్ ఓ భాస్కర్, స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, ఎంపీ ఓ బాలయ్య, వేపల గడ్డ పంచాయతీ బిందు, నకిరి పేట పంచాయతీ సెక్రెటరీ రుక్మిణి ,అధికారులు, పాల్గొన్నారు.

# పాక్ ప్రధాని యూట్యూబ్‌పైనా వేటు

## ప్రసారాలు నిలిపివేసిన భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ,మే2(సాక్ష్యం): పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ సంబంధాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొన్న వేళ అనేక చర్యలు తీసుకుంటున్న భారత్ పలు పాక్ యూట్యూబ్ ఛానళ్లను నిషేదించింది.. ఆ ఘటన తర్వాత భారత ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ యూట్యూబ్ ఛానల్ స్ట్రీమింగ్‌ను మనదేశంలో నిలిపివేసింది. జాతీయ భద్రతకు సంబంధించి భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కంటెంట్ ప్రస్తుతం ఈ దేశంలో అందుబాటులో లేదని ఆ ఛానల్ క్లిక్ చేసిన వారికి ఒక సందేశం దర్శనమిస్తోంది. ఉద్రిక్తతలు భగ్గుమంటోన్న వేళ.. పాకిస్థాన్ కేంద్రంగా నిర్వహిస్తున్న పలు యూట్యూబ్ ఛానళ్ల ప్రసారాలు, సామాజిక మాధ్యమ ఖాతాలను భారత్‌లో నిలిపివేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పాక్ న్యూస్, ఎంటర్టైన్‌మెంట్ మీడియాకు చెందిన పలు ఛానళ్లపై వేటు పడింది. పాక్ మాజీ ఆటగాళ్లు షోయబ్ అక్తర్, బాసిత్ అలీ, షాహిద్ అఫ్రిది ఛానళ్లు కూడా అందులో ఉన్నాయి. ఆ దేశ రక్షణ మంత్రి ఎక్స్ ఖాతాను బ్లాక్ చేసింది. పాకిస్థాన్ క్రికెటర్స్ బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్, షహీన్ అఫ్రిదీ ఇన్‌స్టా ఖాతాలను తాజాగా సస్పెండ్ అయ్యాయి. పాకిస్థాన్ జావెలియన్ త్రోయర్, ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత అర్షద్ నదీమ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను ఇప్పటికే బ్లాక్ చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత చట్టపరమైన చర్యల్లో భాగంగా భారత్‌లో అతని ఖాతాను నిలిపివేశారు. భారత్‌లో నదీమ్ ఖాతా అందుబాటులో లేదు. ఖాతాలోని సమాచారాన్ని నియంత్రించాలన్న చట్టపరమైన అభ్యర్థనను పాటిస్తున్నామని భారత్‌లో నదీమ్ ఇన్‌స్టా ఖాతా తెరిచిన వాళ్లకు ఈ సందేశం కనిపిస్తోంది.

# ప్రపంచ రాజధానుల సరసన అమరావతి

## అత్యతంత అధునాతన నగర నిర్మాణం: నారాయణ

అమరావతి,మే2(సాక్ష్యం): ఏపీ కలల రాజధాని అమరావతిని తరతరాలు గర్వపడేలా నిర్మిస్తామని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. అమరావతి పునర్నిరమాణ సభలో ఆయన ప్రసంగించారు. పదేళ్ల క్రితం ప్రధాని మోదీ చేతుల మీదుగా రాజధాని పురుడు పోసుకుంది. పునఃప్రారంభం కూడా ఆయన చేతుల మీదుగా జరగడం మన అదృష్టం అని అన్నారు. ప్రపంచంలోనే అగ్రభాగాన ఉన్న 5 రాజధానుల్లో ఒకటిగా అమరావతిని




నిర్మించాలనే లక్ష్యంతో 2014-19లోనే రూ.40వేల కోట్ల విలువైన పనులు ప్రారంభించాం. దాదాపు రూ.9వేల కోట్ల పనులు పూర్తి చేశాం. గత ప్రభుత్వం నిర్వాకంతో గత ఐదేళ్లలో రాజధాని పనులు నిలిచిపోయాయి. అధికారంలోకి వస్తే అమరావతిని పూర్తి చేస్తామని కూటమి తరఫున ఎన్నికల ముందు చెప్పాం. ప్రధాని ఆశీస్సులతో సీఎం చంద్రబాబు సారథ్యంలో మూడేళ్లలో అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. ఇచ్చిన హామీ నిలబెట్టు-కుంటాం' అని మంత్రి నారాయణ అన్నారు. గతంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన ఒకే ఒక్క పిలుపుతో 29 గ్రామాల్లో 29,373మంది రైతులు కేవలం 58 రోజుల్లోనే ఒక్క సమస్య కూడా లేకుండా 34వేల ఎకరాల భూమిని అమరావతి కోసం త్యాగం చేయడం దేశ చరిత్రలోనే ప్రథమం. అమరావతి రైతుల త్యాగం వెలకట్టలేనిది. అమరావతి కోసం ఎన్నో త్యాగాలు చేసిన రైతులకు నా పాదాభివందనంఅని అన్నారు.

# అన్ని వర్గాలను ఆదుకున్న కేసీఆర్

## అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

నిజామాబాద్,మే2(సాక్ష్యం): బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత నాటి సిఎం కెసిఆర్దని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కానీ పద్నాలుగు నెలలకే కాంగ్రెస్ మడత చుట్టేసిందని, అభివృద్ధి వెనక్కి పోయిందని అన్నారు. నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్దని వేముల అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత తెలంగాణలో మాత్రమే అన్నారు. గత పాలకులు 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. తెలంగాణలో కరువును పారదోలేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. దీంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి ఆధునిక జలాశయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అలాగే భూగర్భ జలాలలు పెరిగాయన్నారు. రైతులకునీరు, రైతుబంధు సాయం వంటివి అందడం,ధాన్యం కొనుగోళ్లు చేపట్టడంతో వారు సుఖంగా ఉన్నారని అన్నారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రాకున్నా కెసిఆర్ ముందుకు వచ్చి ధాన్యం కొనుగోళ్లను చేపట్టారని అన్నారు. దిగుబడి పెంచేందుకు రైతులు ఆధునిక పద్ధతులు అవలంబిం చేలా చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీటిని కొనసాగించడం లేదన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఆ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. పేదలు, రైతులకు సంక్షేమ పథకాలు పక్కాగా అందాయని గుర్తుచేశారు. రైతులకు వరికి రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ..ఇప్పుడు నోరెత్తడం లేదని విమర్శించారు. ప్రజలను అబద్దాలతో ఆగంచేసే కాంగ్రెస్, బీజేపీ కావాలా.. అభివృద్ధి చేసే బీఆర్ఎస్ కావాలో ప్రజలు నిర్ణయించు కోవాలని సూచించారు.

# వైభవ్ సూర్యవంశీ డకౌట్

ఐపీఎల్ 2025కి ముందే సంచలనంగా మారిన 14 ఏళ్ల పిల్లాడు వైభవ్ సూర్యవంశీ. తనకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మొన్న సెంచరీ బాదేశాడు. గుజరాత్ స్టార్ బౌలర్స్ ను ఎదుర్కొంటూ చిచ్చరపిడుగులా చెలరేగాడాడు. మరో సచిన్ వచ్చాడు, సెహ్వాగ్ కనిపించాడంటూ ఇంటర్నెట్ ని ఒక్కరోజులో అల్ల కల్లోలం చేసిపారేశారు. దాంతో చిన్నోడికి దిష్టి తగిలి, మరుసటి మ్యాచ్‌లోనే డకౌట్ అయ్యాడు వైభవ్ సూర్యవంశీ. భయం అనేదే లేకుండా మొన్నటి గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ లో అంతర్జాతీయ స్థాయి బౌలర్లను వైభవ్ సూర్యవంశీ ఓ ఆటాడుకున్నాడు. 11 సిక్సర్లు బాదిన ఆ బుడ్డోడు 35 బంతుల్లోనే సెంచరీ చేసి తన వైభవాన్ని మొదలుపెట్టాడు. ప్రపంచ క్రికెట్ కు తన పేరు ను పరిచయం చేయడం కాదు గుర్తుంచుకునేలా చేశాడు. సోషల్ మీడియాతో పాటు బయట సైతం ఎటు చూసినా వైభవ్ సూర్యవంశీ పేరు మార్మోగిపోయింది. దాంతో మరుసటి మ్యాచ్ లో మరో మంచి ఇన్నింగ్స్ ఆడతాడేమో అనుకుంటే ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్ లో డకౌట్ అయిపోయాడు. భారీ స్కోరు మ్యాచ్ లో వైభవ్ బ్యాట్ ఝులిపిస్తే జట్టుకు ప్రయోజనం అనుకుంటే దిష్టి తగిలి ఖాతా తెరవకుండానే ఔటైపోయాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ విసిరిన 218 పరుగుల టార్గెట్ ఛేదించేందుకు రాజస్తాన్ రాయల్స్ మరో ఓపెనర్ యశస్వి జైశ్వాల్ తో కలిసి బరిలోకి దిగిన సూర్యవంశీ ముంబై బౌలర్ దీపక్ చాహర్ బౌలింగ్ లో విల్ జాక్స్ క్యాచ్ పట్టడంతో సున్నా కే పెవిలియన్ చేరాడు. దాంతో కాస్త నిరాశగా, డల్ ఫేస్ పెట్టుకుని డగౌట్ కు వెళ్లాడు సూర్యవంశీ. అంత చిన్న ఏజ్ లో ఎంతో సాధించిన అతడిపై ఒత్తిడి పెంచడం, భారీగా ఆశించడంతో మనమే కారణమా అని ఫ్యాన్స్ అంతా భావించేలా పరిస్థితి తయారైంది. రాజస్తాన్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా అభిమానులను, క్రికెటర్లను ఈ విషయంపై సున్నితంగా వారించాడు. ప్రెస్ మీట్ లో తనను 19 ప్రశ్నలు అడిగితే అందులో 17 ప్రశ్నలు వైభవ్ సూర్యవంశీ గురించే అడిగారు. ఇంత చిన్న వయసులో వైభవ్ పై అంత అటెన్షన్ అవసరం లేదని, ప్రెజర్ పెంచటం తగదన్నాడు ద్రావిడ్. అతడు ఇంకా నేర్చుకోవాలని, తనను స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసేలా వదిలేయాలని సూచించాడు. వైభవ్ బ్యాటింగ్ టెక్నిక్ సంగతి తను చూసుకుంటానని ద్రావిడ్ హామీ ఇచ్చాడు. సెంచరీ కొట్టిన నెక్ట్స్ మ్యాచ్ వైభవ్ సూర్యవంశీ డకౌట్ అవుతాడని ఎవరూ ఊహించలేదు. కానీ వయసుకు మించిన అంచనాలు, అనుభవానికి మించిన ఒత్తిడి.. ఒక్క మాటలో చెప్పాలంటే బాలుడికి దిష్టి పెట్టేయడంతో డకౌట్ అయ్యాడని క్రికెట్ ప్రేమికులు అంటున్నారు.




# రివ్యూతో బతికి పోయిన రోహిత్




ముంబై ఇండియన్స్ కెప్టెన్ రోహిత్ శర్మ చేసిన పని గురించి సోషల్ మీడియాలో రచ్చ జరుగుతోంది. రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ లో తను ఆఖరి క్షణంలో రివ్యూ తీసుకుని అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఆ రివ్యూ ఫలితం తనకు అనుకూలంగా రావడంతో క్రికెట్ ప్రేమికుల మనసుల్లో ఎన్నో ప్రశ్నలకు లేవనెత్తుతోంది. ఆఫ్ఘానిస్థాన్ బౌలర్ ఫజల్ హఖ్ ఫరూఖీ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్ ఐదో బంతిని రోహిత్ ఆడగా, షాట్ మిస్సయ్యి ఆ బంతి అతని కుడి కాలికి తాకింది. దీనిపై అప్పీల్ చేయగా, అంపైర్ వెంటనే ఔటిచ్చాడు. అయితే ఎల్బీపై రివ్యూ కోసం రోహిత్ చాలా సేపు ఆలోచించి, తాత్సారం చేశాడు. అయితే మరో సెకన్లో టైమర్ ముగుస్తుందనగా, అతను రివ్యూ తీసుకున్నాడు. దీనిని థర్డ్ అంపైర్ పరిశీలించగా, బంతి లెగ్ వికెట్ ఆవతల పిచ్ అయినట్లు తేలింది. దీంతో రోహిత్ బతికి పోయాడు. ఈ మ్యాచ్ లో స్టన్నింగ్ అర్థ సెంచరీ చేసిన హిట్ మ్యాన్ జట్టు భారీ స్కోరు సాధించేందుకు తన వంతు సాయం చేశాడు. ఇక రోహిత్ రివ్యూపై సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన కనిపిస్తోంది. చాలామంది తమకు తోచిన కామెంట్లు చస్తూ, లైకులు, షేర్లతో వీడియోను వైరల్ చేస్తున్నారు. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబైకి బ్యాటర్లు అద్భుతమైన స్టార్ట్ నిచ్చారు. ముఖ్యంగా ఓపెనర్లు ర్యాన్ రికెల్టన్ (38 బంతుల్లో 61, 7 ఫోర్లు, 3 సిక్సర్లు), రోహిత్ (36 బంతుల్లో 53, 9 ఫోర్లు)తో సత్తా చాటారు. వీరిద్దరూ ఆతిథ్య బౌలర్లను చితక్కొట్టారు. దీంతో పవర్ ప్లేలోనే 58 పరుగులు వచ్చాయి. ఆ తర్వాత కూడా వీరిద్దరూ జోరు కొనసాగించడంతో బౌండరీల వర్షం కురిసింది. ముందుగా రికెల్టన్ 29 బంతుల్లో ఫిఫ్టీ బాదాడు. ఆ తర్వాత రోహిత్ 31 బంతుల్లోనే అర్థ సెంచరీ చేసుకున్నాడు. ఫస్ట్ రికెల్టన్ ఔట్ కావడంతో 116 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత కాసేపటికే రోహిత్ కూడా పెవిలియన్ కు చేరాడు. సెట్ అయిన బ్యాటర్లు ఇద్దరు ఒకేసారి ఔట్ కావడంతో ముంబై కాస్త వెనుకడుగు వేసినట్లు అనిపించింది. అయితే నాలుగో నెంబర్లో సర్ప్రయిజ్ గా హార్దిక్ బ్యాటింగ్ దిగి, సత్తా చాటాడు. వీరిద్దరూ మెరుపు బ్యాటింగ్ చేయడంతో ముంబై భారీ స్కోరు చేసింది. వీరిద్దరూ సరిగ్గా చెరో 23 బంతులాడి సరిగ్గా 48 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. ఇందులో సూర్య 4 ఫోర్లు, 3 సిక్సర్లు బాదగా, హార్దిక్ మాత్రం 6 ఫోర్లు, 1 సిక్సర్ బాదాడు. దీంతో ముంబై 215o పరుగులు మార్కును దాటింది.

## కోహ్లీని ఇంపాక్ట్ చేసిన మార్క్ బౌచర్

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు యూట్యూబ్ చానెల్‌పై మయంతి



లాంజర్‌తో జరిగిన పోడ్కాస్ట్‌లో, విరాట్ కోహ్లీ చెప్పారు, కెరీర్ ప్రారంభ దశలో తనతో ఆడిన ఆటగాళ్లలో మార్క్ బౌచర్ అతనిపై అతిపెద్ద ప్రభావాన్ని చూపించాడని. బౌచర్ అతని ఆటలో మెరుగుదలకు అవసరమైన బలహీనతలను గుర్తించి, అడగకుండా సలహా ఇచ్చేవాడని తెలిపాడు. కోహ్లీ మాట్లాడుతూ, "నేను అరంగేట్ర దశలో ఆడిన ఆటగాళ్లలో మార్క్ బౌచర్ నా మీద అత్యధిక ప్రభావం చూపించాడని పేర్కొన్నాడు. నేను అడగకుండానే అతడు తనను గైడ్ చేశాడని వెల్లడించాడు. 2020లో డివిలియర్స్‌తో ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లో మాట్లాడినప్పుడు కూడా కోహ్లీ బౌచర్‌ను ప్రశంసించారు. ఆర్సీబీ నెట్‌లో టెన్నిస్ బంతిని, రాకెట్‌ను తీసుకుని బౌన్సర్లను, షార్ట్ బాల్స్‌ను ప్రాక్టిస్ చేయించారు. "మీరు అంతర్జాతీయ క్రికెట్ ఆడాలనుకుంటే, షార్ట్ బాల్ ఆడటం నేర్చుకోవాల్సిందే.. లేకపోతే పూర్తిగా ఇంగ్లాండ్ టూర్ గురించి మర్చిపో" అంటూ స్పష్టంగా సూచించాడని అతడి దూరదృష్టి తనకు ఎంతో ప్రేరణగా నిలిచిందని కోహ్లీ పేర్కొన్నాడు. అనంతరం క్రికెటర్‌గా ఎదిగిన విరాట్ కోహ్లీ, ప్రస్తుతం తన 18వ ఐపీఎల్ సీజన్‌లో 10 ఇన్నింగ్స్‌లో 443 పరుగులు చేసి, మళ్లీ ఆరెంజ్ క్యాప్ పోటీలో కొనసాగుతున్నారు. దీని ద్వారా ఆయనలో ఇంకా అత్యున్నత స్థాయిలో ప్రదర్శించాలనే ఉత్సాహం కొనసాగుతూనే ఉంది. మొత్తంగా ఐపీఎల్ లో విరాట్ కోహ్లీ లెక్కలేనన్ని రికార్డులు ఉన్నాయి. మునుముందు కూడా ఐపీఎల్ లో విరాట్ మరిన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకోవడం ఖాయం.ఇక ప్రస్తుత సీజన్ లో ఆర్సీబీ ప్లేఆఫ్స్ రేసులో ముందుంది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్‌లో 10 మ్యాచ్‌లు ఆడి 14 పాయింట్లు సంపాదించి, నెట్ రన్‌రేట్ 0.521తో ప్లేఆఫ్స్ కోసం కీలక పోటీ విభాగంలో నిలిచింది. ఇంతకుముందు రన్‌రేట్ వల్ల వారు చరిత్రలోనే ప్రథమ స్థానంలో ఉండగా, ముంబయి ఇండియన్స్ మే 1న చేసిన ద్వితీయ దీర్ఘ విజయంతో ని టాప్ స్థానం నుంచి పక్కకు నెట్టింది. ఇంకా నాలుగు లీగ్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి %-% చెన్నై సూపర్ కింగ్స్, లక్నో సూపర్ జైంట్స్ , సన్‌రైజర్స్ హైదరాబాదు కోల్‌కతా నైట్ రైడర్స్ . ప్లేఆఫ్స్‌లో ఖచ్చితంగానే చేరాలంటే మరో మ్యాచ్ గెలవాల్సింది. అయినా ఇతర ఫలితాలు అనుకూలంగా ఉంటే 14 పాయింట్లతో కూడా అవకాశం ఉంది. ఇప్పటికైయితే ఆర్సీబీకి ప్లేఆఫ్స్ ప్రాబబిలిటీ అంచనగా 88%గా ఉంది.




# ఏడో విజయంతో టాప్ ప్లేస్‌కు ముంబై

ముంబై ఇండియన్స్ కంబ్యాక్ అద్భుతంగా సాగుతోంది. వరుసగా ఆరో విజయంతో ఈ సీజన్ ను షేక్ చేసింది. గురువారం జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్ లో సరిగ్గా 100 పరుగులతో ఆతిథ్య రాజస్థాన్ రాయల్స్ పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 217 పరుగులు చేసింది. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ విధ్వంసకర ఫిఫ్టీ (38 బంతుల్లో 61, 7 ఫోర్లు, 3 సిక్సర్లు) సాధించాడు. అనంతరం ఛేదనలో రాయల్స్.. 16.1 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌటైంది. పేసర్ జోఫ్రా ఆర్చర్ (27 బంతుల్లో 30, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) చివర్లో బౌండరీలు బాది, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ఇంపాక్ట్ ప్లేయర్ కర్ణ్ శర్మ, ట్రెంట్ బౌల్ట్ లకు మూడేసి వికెట్లతో సత్తా చాటారు. ఇక టోర్నీలో 8వ పరాజయంతో రాయల్స్ ఈ సీజన్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఏడో విజయంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ముంబై చేరుకుంది. బ్యాటింగ్ కు స్వర్గదామం లాంటి ఈ వికెట్ పై ఓపెనర్లు రెచ్చి పోయారు. రెండో ఓవర్లలోనే రివ్యూతో బతికి పోయిన రోహిత్ శర్మ (36 బంతుల్లో 53, 9 ఫోర్లు) సత్తా చాటాడు. అతనికి రికెల్టన్ తోడవడంతో ముంబై స్కోరు బోర్డు వేగంగా సాగింది. వీరిద్దరూ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఓవర్ కి పది పరుగుల రన్ రేట్ తో రన్స్ సాధించారు. పవర్ ప్లేలో 58 పరుగులు చేసిన ముంబై.. ఆ తర్వాత ఓపెనర్లు మరింతగా రెచ్చిపోవడంతో వేగంగా పరుగులు సాధించింది. ఈ నేపథ్యంలో 29 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న రికెల్టన్.. ఆ తర్వాత కాసేపటికే ఔటయ్యాడు. దీంతో 116 పరగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత 31 బంతుల్లో రోహిత్ ఫిఫ్టీ పూర్తి చేసుకుని, పెవిలియన్ కు చేరాడు. ఆ తర్వాత వచ్చిన సూర్య కుమార్ యాదవ్, కెప్టెన్ హార్దిక్ పాండ్యా చెరో 48 పరుగులను సాధించి, జట్టుకు భారీ స్కోరు అందించారు.వీరద్దరూ అబేధ్యమైన మూడో వికెట్ కు 94 పరుగులు జోడించారు. బౌలర్లలో తీక్షణ, రియాన్ పరాగ్ కు చెరో వికెట్ దక్కింది. గత మ్యాచ్ లో 210 పరగులను అలవోకగా ఛేదించిన రాయల్స్.. ఈ మ్యాచ్ లో మాత్రం తేలిపోయింది. ముఖ్యంగా బ్యాటర్లు వచ్చిన వాళ్లు, వచ్చినట్లు వెనుదిరగడంతో ఘోర పరాజయం పాలైంది. గత మ్యాచ్ లో సెంచరీ హీరో వైభవ్ సూర్యవంశీ డకౌట్ గా వెనుదిరగడంతో వికెట్ల పతనం ప్రారంభమైంది. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (13), నితీశ్ రాణా (9), కెప్టెన్ పరాగ్ (16), ధ్రువ్ జురెల్ (11), షిమ్రాన్ హిట్ మెయర్ డకౌట్ గా అయ్యి నిరాశ పర్చారు. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన శుభమ్ దూబే (15) ఆకట్టుకోలేకపోయాడు. అయితే చివర్లో జోఫ్రా ఆర్చర్ బౌండరీలు బాదడంతో రాయల్స్ వంద పరుగుల మార్కును దాటింది. మిగతా బౌలర్లలో జస్ ప్రీత్ బుమ్రాకు రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో వరుసగా ఆరో విజయంతో ముంబై దుమ్ము రేపింది. ఓవరాల్ గా ఈ సీజన్ లో ఏడో విజయంతో టాప్ ప్లేస్ కు చేరుకుంది.

## సాయి సుదర్శన్‌ను జట్టులోకి తీసుకోవాలి

### భారత మాజీ క్రికెటర్, మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి

గుజరాత్ టైటన్స్ స్టార్ సాయి సుదర్శన్ ఐపీఎల్ 2025లో బ్యాట్‌తో అద్భుత ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంటున్న నేపథ్యంలో, భారత మాజీ క్రికెటర్ మరియు మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ఆయనను ఇంగ్లాండ్ పర్యటనకు భారత జట్టులో ఎంపిక చేయాలని సూచించారు. సాయి సుదర్శన్ మొదటినుండి ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటూ వస్తున్నాడు. ఇండియా 'ఎ' తరఫున పలు టూర్‌లలో ప్రదర్శన చూపించిన ఈ ఎడమచేతి బ్యాట్స్‌మన్, 2024-25 బార్డర్-గావాస్కర్ సిరీస్ తొలి టెస్ట్‌కి శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఎంపిక అవుతాడని ఊహించబడినప్పటికీ, ఆ సమయానికి సెలక్టర్లు దేవ్‌దత్ పదిక్కల్‌ను



ఎంపిక చేశారు.ప్రస్తుతం 23 ఏళ్ల సాయి, గుజరాత్ టైటన్స్ తరఫున ఐపీఎల్ 2025లో 9 మ్యాచ్‌లలో 456 పరుగులు చేశాడు. అంతేకాకుండా, ఇంగ్లాండ్‌లో సరీ తరఫున కౌంటీ క్రికెట్‌లో కూడా అనుభవం సంపాదించాడు. సరీ తరఫున 5 మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో మొత్తం 281 పరుగులు చేశాడు. ఈ అనుభవం ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు అతన్ని మంచి అభ్యర్థిగా నిలబెడుతోంది.రవి శాస్త్రి ఐసీసీ రివ్యూలో మాట్లాడుతూ, "ఈ యువకుడిని నేను అన్ని ఫార్మాట్లలో చూడగలగాలని ఆశిస్తున్నాను. అతడి టెక్నిక్, ఎడమచేతి ఆటగాడిగా ఇంగ్లాండ్‌లో అతడి అనుభవం ఇవన్నీ చూస్తుంటే అతను నా జాబితాలో అగ్రస్థానంలో ఉంటాడు," అన్నారు.2025-27 వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా జూన్ నుంచి ఆగస్ట్ వరకు జరగనున్న ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. రవి శాస్త్రి, భారత జట్టులో ఎడమచేతి పేసర్ అవసరం ఉందని కూడా అభిప్రాయపడ్డారు. కెంట్ తరఫున కౌంటీ క్రికెట్ ఆడిన అర్షదీప్ సింగ్‌ను ఈ నేపథ్యంలో మంచి ఎంపికగా పరిగణించారు."నాకు ఒక ఎడమచేతి పేసర్ అవసరమవుతుంది.

## మళ్ళీ క్రికెట్ లో అడుగుపెట్టనున్న కపిల్ దేవ్!!

భారత క్రికెట్‌కు మరోసారి గర్వకారణమైన ఘట్టం ఎదురైంది. ఈసారి కొత్త రూపంలో 1983 ప్రపంచకప్ విజేత కెప్టెన్ కపిల్ దేవ్ తిరిగి క్రికెట్ ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. ఆయన రాబోయే %u%20 ముంబై లీగ్ 2025 సీజన్ కోసం సోబో ముంబై ఫాల్కన్స్ జట్టుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని వారాల ముందే ఈ ప్రకటన అధికారికంగా వెలువడింది. ప్రపంచ క్రికెట్‌లో గొప్ప ఆల్‌రౌండర్లలో ఒకరిగా పేరు పొందిన కపిల్ దేవ్, ఇప్పుడు తన అనుభవాన్ని, ప్రభావాన్ని ముంబై క్రికెట్‌కు అందించబోతున్నారు.ఈ సందర్భంగా కపిల్ దేవ్ మాట్లాడుతూ, "సోబో ముంబై ఫాల్కన్స్ తమ తొలి ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు వారితో కలిసి ఉండటం నాకు గౌరవంగా ఉ



ంది" అంటూ భావోద్వేగంగా స్పందించారు. సోబో ముంబై ఫాల్కన్స్ యజమాని అమీత్ హెచ్ గధోక్ కూడా ఈ విషయంపై స్పందిస్తూ, కపిల్ దేవ్ జట్టులో చేరటం వల్ల వారి జట్టుకు గొప్ప ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. "అతని అద్భుతమైన వారసత్వం, అపారమైన అనుభవం జట్టుకు మార్గనిర్దేశక శక్తిగా మారుతాయి" అని పేర్కొన్నారు. 20 ముంబై లీగ్ మూడవ ఎడిషన్ ఈ నెల మే 26 నుంచి ప్రారంభమై జూన్ 8 వరకు ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే స్టేడియంలో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు మొత్తం 20 మ్యాచ్‌లలో తలపడనున్నాయి. ఇప్పటికే రోహిత్ శర్మను ఈ లీగ్‌కు బ్రాండ్ ఫేస్‌గా ఎంపిక చేయగా, సూర్యకుమార్ యాదవ్, అజింక్య రహానే, శార్దూల్ ఠాకూర్, శివం దుబే, పృథ్వీ షా వంటి భారత క్రికెట్ స్టార్ ప్లేయర్లు లీగ్‌ను మరింత రంజకంగా మార్చనున్నారు. ఈ టోర్నమెంట్ మొత్తం జియో హాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారమవుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులందరికీ ఇది ఒక క్రికెట్ పండుగగా మారనుంది. కపిల్ దేవ్ లాంటి దిగ్గజం మళ్లీ క్రికెట్‌కు దగ్గరయ్యారు అనడం సంతోషకరం. ఇది యువ క్రికెటర్లకు ప్రేరణగా నిలిచే అవకాశముంది.




## పద్మనాభస్వామి ఆలయం చుట్టూ జటాధర

టాలీవుడ్ స్టార్ హీరో సుధీర్ బాబు నటిస్తున్న పాథలాజికల్, నేచురల్ థ్రిల్లర్ మూవీ 'జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియో సమర్పణలో కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా మూవీని నిర్మిస్తున్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం కథాంశంతో మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో.. బాలీవుడ్ బ్యూటీ– సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్‌లో ఆమె కనిపించబోతున్నట్లు ఆమె లుక్ చూస్తే తెలుస్తోంది. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది.. ఇక ఈ సినిమాలో విలన్ గా రోహిత్ పాఠక్ నటిస్తున్నాడు. 'ఖాకీ', 'సీటీ–మార్','సీతా రామం', 'వీర సింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య' వంటి హిట్ సినిమాల్లో తన విలనిజంతో ఆకట్టుకుని తెలుగులో బాగా పాపులర్ అయ్యాడు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమాలో కూడా ఓ విలన్ గా నటిస్తున్నాడు. అయితే తాజా సమాచారం ప్రకారం 'జటాధర' లో రోహిత్ కి భార్య పాత్రలో మహేష్ బాబు మరదలు శిల్పా శిరోద్కర్ కనిపించనుందట. ఈమె రోల్ కూడా చాలా పవర్ఫుల్‌గా ఉంటుందని సమాచారం. త్వరలోనే ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా వదిలే అవకాశం ఉంది.

# నటనకు గుడ్‌బై చెప్పేస్తానేమో: అజిత్

కోలీవుడ్ స్టార్ హీరో, పద్మ భూషణ్ అజిత్ కుమార్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. ఆయన నటించిన చాలా సినిమాలు తెలుగులో రిలీజై ప్రేక్షకులని ఎంతగానో అలరించాయి. ఇటీవల అజిత్ సినిమాల కన్నా కూడా మోటార్ రేసింగ్ పై ఎక్కువగా దృష్టి సారించాడు. మోటర్ రేసింగ్‌లో తల ఎన్నిసార్లు గాయపడ్డా కూడా దానిని వీడడం లేదు. అయితే తాజాగా ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు అభిమానుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎప్పుడు నటన నుండి వైదొలుగుతానో తెలియదు. బలవంతంగా వీడాల్సి రావచ్చు. నేను ఏ విషయాన్నైన కూడా తేలికగా తీసుకోకూడదు అనుకుంటు–న్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో, అప్పుడు వైదొగలగక తప్పదు. ఒకవేళ నన్ను అంతా ఆదరిస్తున్నప్పుడే తప్పుకుంటానేమో. జీవితం చాలా విలువైనది. నేను నా కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. నా స్నేహితులు క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ ఏంటో అర్థమవుతుంది. సమయాన్ని వృథా చేయకుండా నా లైఫ్‌లోని ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలని అనుకుంటున్నా అని అజిత్ అన్నారు. తాను యాక్సిడెంటల్ స్టార్ అని అన్నాడు. రంగుల ప్రపంచంలో భాగం కావాలని తాను ఎప్పుడూ ఎ÷–లాన్ చేసుకోలేదని అనుకోకుండా నటు–డయ్యానంటూ అజిత్ అన్నారు. నటనపై ఎప్పుడు దృష్టి పెట్టలేదు. యాక్సిడెంటల్ స్టార్‌ని నేను. స్కూల్ చదువుల తర్వాత ఆటోమొబైల్ రంగంలో పని చేసాను??? అని అజిత్ తెలిపారు. 18 ఏళ్లు ఉన్నపుడు రేసింగ్ స్టార్ట్ చేశాను. రేసింగ్ ఖర్చుతో కూడుకున్న పని అవ్వటంతో మా అమ్మానాన్నలు ఆర్థికంగా నాకు అంతగా సపోర్ట్ చేయలేకపోయారు. అయిన నేను వెనక్కి తగ్గలేదు. ఓ రోజు నేను రేస్ ట్రాకులో ఉ ండగా.. మోడల్ కోఆర్డినేటర్ నా దగ్గరకు వచ్చి మోడలింగ్‌లో ఆసక్తి ఉంటే తనను కలవమని ఓ కార్డ్ ఇచ్చి వెళ్లాడు. రేసింగ్ కోసం డబ్బులు వస్తాయి కాబట్టి ఓకే చెప్పాను. మోడలింగ్‌లో వచ్చిన డబ్బుల్ని రేసింగ్ కోసం వాడేవాడిని. ఓ సారి తెలుగు సినిమా ఆడిషన్‌కు కాల్ రాగా, నాకు తెలుగు రాదు కాబట్టి నేర్చుకున్నా. మా కుటు–ంబానికి సినిమాలతో అస్సలు సంబంధం లేదు కాబట్టి వారు భయపడ్డారు. వారికి నచ్చజెప్పి సినిమాల్లోకి వెళ్లా. వ్యాపారంలో బాగా దెబ్బతినటం వల్ల నేను సినిమాల్లోకి వచ్చాను.. నా యాస కారణంగా కూడా చాలా విమర్శలు కూడా ఎదుర్కొన్నాను. పట్టు–దలతో అన్నిటిపై పట్టు– సాధించాను. సినిమాల విషయంలో ఎంతో నిజాయితీగా ఉన్నాను అంటూ అజిత్ పేర్కొన్నారు.






## వేవ్స్ సమ్మిట్‌లో మహావీర్ జైన్ ఫిల్మ్స్‌తో కలిసి 9 ప్రాజెక్ట్‌ల్ని నిర్మిస్తామని ప్రకటించిన లైకా సంస్థ

అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వేవ్స్ (WAVES – వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్) సమ్మిట్ ఘనంగా జరిగింది. గురువారం (మే 1) నాడు జియో కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భారత చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులెందరో విచ్చేశారు. ఈ క్రమంలో లైకా సంస్థ తమ భవిష్యత్ ప్రాజెక్ట్‌ల గురించి ప్రకటించింది.

ప్రధాని మోదీ విజన్, లక్ష్యాలకు అనుగుణంగా భారత్‌ను అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ ఎంటర్టైన్మెంట్‌గా తీర్చి దిద్దేందుకు 9 ప్రాజెక్టుల్ని చేయబోతోన్నట్టుగా లైకా సంస్థ ప్రకటించింది. ఈ మేరకు మహావీర్ జైన్ ఫిల్మ్స్, లైకా ప్రొడక్షన్ సంయుక్తంగా 9 ప్రాజెక్టుల్ని నిర్మించబోతోంది.

ఈ సందర్భంగా లైకా సంస్థ గ్రూప్ చైర్మన్ డా.సుభాస్కరణ్ మాట్లాడుతూ.. 'భారతీయ మూలాలు కలిగిన ప్రపంచ సంస్థగా లైకా గ్రూప్ భారతీయ సినిమాకు, ప్రపంచ ప్రేక్షకులకు మధ్య వారధిగా పనిచేయడానికి మరింతగా కృషి చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు భారతదేశ అసాధారణ సాంస్కృతిక వారసత్వం, కథల్ని చెప్పేందుకు, మన సంప్రదాయాలను చాటి చెప్పేందుకు, వరల్డ్ కంటెంట్‌ను రూపొందించడానికి మహావీర్ జైన్ ఫిల్మ్స్‌తో భాగస్వామ్యం అవ్వడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.ఈ క్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అశ్వినీ వైష్ణవ్, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డా. ఎల్ మురుగన్‌లత చైర్మన్ అల్లిరాజా సుభాస్కరణ్, మహావీర్ జైన్ ముచ్చటించారు.

## శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకున్న సోనుధి ఫిలిమ్ ఫ్యాక్టరీ ప్రొడక్షన్ నెం1– ఆర్‌యు రెడ్డి

సోనుధి ఫిలిమ్ ఫ్యాక్టరీ అధినేత ఆర్.యు రెడ్డి అన్నమాట ప్రకారం తాను ప్రారంభించిన ప్రొడక్షన్ నం1 సినిమా దిగ్విజయంగా షూటింగ్ పూర్తి చేసుకుందన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ–'' ఇదొక కొత్త రకమైన సినిమా. అనేక ఎమోషన్స్ కలగలిసిన కథ. మంచి కథ కావటంతో మా నటీనటులు ఆశిష్‌గాంధీ, మానస రాధాకృష్ణన్‌ల నుండి ఎంతో చక్కని సహకారం లభించటంతో సినిమాను అనుకున్న సమయానికి షూటింగ్ పూర్తి చేయగలిగాం. మా దర్శకులు కిరణ్ కిట్టి, లక్ష్మీ చైతన్యలు కొత్తవారైనా చెప్పిన కథను చెప్పినట్లు తెరకెక్కించారు. ఒక్క పాట మినహా షూటింగ్ పార్టంతా పూర్తయింది. ఆ పాటను ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చేయనున్నారు. త్వరలోనే సినిమా టైటిల్‌ను, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తాం. సినిమాను రెండు నెలల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తాం. ప్రముఖ సంగీత దర్శకుడు గోపిసుందర్ అందించిన ఆరు పాటలు మా సినిమాకు హైలెట్‌గా నిలుస్తాయి. మా బ్యానర్‌నుండి మరికొన్ని సినిమాలు ఈ ఏడాదిలో ప్రారంభిస్తాం'' అన్నారు.





## అందరిలోనూ ఆసక్తి కలిగిస్తున్న 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్ లుక్ విడుదల

ప్రముఖ కమెడియన్, నటుడు ప్రవీణ్ త్వరలోనే భకాసుర అనే రెస్టారెంట్‌ను ప్రారంభించబోతున్నారు.. అనే న్యూస్ అందరిలోనూ కాస్త ఆసక్తి కలిగించి వైరల్‌గా మారింది. అయితే ప్రవీణ్ నటుడిగా బిజీగానే ఉన్నాడు కదా.. మరీ వ్యాపారంలోకి ఎందుకు వెళ్లుతున్నాడు అనే సందేహం కూడా అందరిలో కలిగింది. అయితే ఎట్టకేలకు ఇప్పుడు ఈ న్యూస్‌పై ఓ క్లారిటీ వచ్చింది. ప్రవీణ్ ఎటువంటి రెస్టారెంట్‌ను పెట్టడం లేదు.. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం పేరు 'భకాసుర రెస్టారెంట్'. ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రవీణ్ పెద్ద గరిటెతో వంట చేస్తుండటం.. ఆ పక్కనే ఇతర పాత్రలు ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. ఆ పోస్టర్‌లోనే గమనిస్తే వైవా హర్ష, షైనింగ్ ఫణి మరో వైపు విచిత్రంగా సమ్‌థింగ్ స్పెషల్ పాత్రలుగా కనిపిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్దమైంది.ప్రమోషనల్ భాగంగా ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ "హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతరంతో పాటు అన్ని వర్గాలు అలరించే అంశాలున్నాయి. ప్రతి సన్నివేశం అందరికి ఎంతో థ్రిల్‌ను పంచుతుంది. ప్రవీణ్ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమాగా ఇది ఉండబోతుంది. నటుడిగా ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా చిత్రం తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది' అన్నారు.



## 'కింగ్‌డమ్' చిత్రం నుండి మొదటి గీతం 'హృదయం లోపల' విడుదల

'కింగ్‌డమ్' చిత్రం నుండి ఇటీవల విడుదలైన 'హృదయం లోపల' ప్రోమోకి విశేష స్పందన లభించింది. తక్కువ వ్యవధిలోనే 20 మిలియన్లకు పైగా వీక్షణలు సాధించి, పూర్తి గీతం కోసం అందరూ ఎదురుచూసేలా ఉంది. తాజాగా 'హృదయం లోపల' గీతం విడుదలైంది. విడుదలైన నిమిషాల్లోనే ఊహించిన దానికంటే భారీ స్పందనను సొంతం చేసుకుంది.

అనిరుధ్ రవిచందర్ తన మనోహరమైన సంగీతంతో 'హృదయం లోపల' గీతాన్ని అందంగా మలిచారు. గాయని అనుమిత నదేశన్ తో కలిసి అనిరుధ్ స్వయంగా ఈ పాటను ఆలపించడం విశేషం. వీరి మధుర గాత్రం పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. ఈ గీతానికి కెకె కవితాత్మకమైన సాహిత్యాన్ని అందించారు. దార్ గై తనదైన కొరియోగ్రఫీతో పాటలోని భావోద్వేగానికి దృశ్యరూపం ఇచ్చారు.

'హృదయం లోపల' గీతం విడుదల సందర్భంగా సంగీత దర్శకుడు అనిరుధ్ కి కథానాయకుడు విజయ్ దేవరకొండ తన సామాజిక మాధ్యమం ఖాతా అయిన ట్విట్టర్ ద్వారా భావాలను పంచుకున్నారు. "3, VIP చిత్రాల సమయంలోనే అనిరుధ్ సంగీతానికి అభిమానిని అయిపోయాను. నటుడు కావాలనే నా కల నెరవేరితే, అతనితో కలిసి పని చేయాలి అనుకున్నాను. పదేళ్ల తర్వాత, నా పదమూడో సినిమాకి ఇది సాధ్యపడింది. మా కలయికలో మొదటి గీతం విడుదల కావడం చాలా సంతోషంగా ఉంది." అని విజయ్ దేవరకొండ రాసుకొచ్చారు.

కథానాయకుడు విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, సంగీత దర్శకుడు అనిరుధ్ త్రయం చేతులు కలిపితే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా 'హృదయం లోపల' గీతం ఉంది. 'కింగ్‌డమ్' రూపంలో ఓ మంచి ఆల్బమ్ ని అందించబోతున్నట్లు తొలి గీతంతోనే ఈ త్రయం హామీ ఇచ్చింది.

వీడియో సాంగ్ లో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. కథ లోతును తెలియజేస్తూ.. సినిమా పట్ల ఆసక్తిని, అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి. ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలకు తగ్గట్టుగా, ఎక్కడా రాజీ పడకుండా సినిమాని భారీస్థాయిలో రూపొందిస్తున్నారని విజువల్స్ ని బట్టి అర్థమవుతోంది.జోమోన్ టి. జాన్ మరియు గిరీష్ గంగాధరన్ ఛాయాగ్రహణం అత్యున్నత స్థాయిలో ఉంది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్ర ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.దర్శకుడు గౌతమ్ తిన్ననూరి అద్భుతమైన కథను, అంతే అద్భుతంగా తెరకెక్కిస్తూ 'కింగ్‌డమ్'తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్, శ్రీకరా స్టూడియోస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మే 30వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.

## నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న "గుర్రం పాపిరెడ్డి" సినిమా మోషన్ పోస్టర్ రిలీజ్

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా "గుర్రం పాపిరెడ్డి". ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేను సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తు న్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న "గుర్రం పాపిరెడ్డి" సినిమా మోషన్ పోస్టర్ ను ఈ రోజు మేకర్స్ రిలీజ్ చేశారు. "గుర్రం పాపిరెడ్డి" మూవీ మోషన్ పోస్టర్ పూర్తిగా కొత్తగా ఉండి ఆకట్టుకుంటోంది. పర్ఫెక్ట్ డార్క్ కామెడీ మూవీ ఎలా ఉండబోతుందో ఈ మోషన్ పోస్టర్ చూపిస్తోంది. డిఫరెంట్ గా డిజైన్ చేసిన క్యారెక్టర్స్ ను హైదరాబాద్ సిటీ బ్యాక్ డ్రాప్ లో కాంటెంపరరీగా, స్టైలిష్ గా ప్రెజెంట్ చేశారు దర్శకుడు మురళీ మనోహర్. మోషన్ పోస్టర్ లోని సర్ ప్రైజింగ్ ఎలిమెంట్స్, కామెడీ హైలైట్ గా నిలుస్తున్నాయి.




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756